

16లో...

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్




నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 07, మే 2026 | 16 పేజీలు


# నకిలీ విత్తనాలపై.. నజర్

- టాస్క్ ఫోర్స్ కమిటీల ఏర్పాటు
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన
- ముందస్తుగా నకిలీ విత్తనాలు అరికట్టే చర్యలు
- అక్రమ రవాణా నిర్మూలనకు చెక్ పోస్ట్‌లు
- ముమ్మరమైన తనిఖీలు





**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** ప్రతి ఏటా నకిలీ విత్తనాల బెడద రైతులను వీడడం లేదు. రైతులకు మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలను పలువురు ముఠాలుగా ఏర్పడి పల్లెల్లో తిరుగుతూ రైతులకు అప్పగిస్తున్నారు. అవగాహన లేక రైతులు నకిలీ విత్తనాలను కొని నష్టపోతున్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ కమిటీలుగా ఏర్పడి నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కడో ఒకచోట రైతులు మాత్రం నష్టపోక తప్పడం లేదు. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈసారి ముందస్తుగానే ప్రభుత్వము నకిలీ విత్తనాలను అరికట్టేందుకు నజర్ పెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేశారు. పైన పేర్కొన్న మూడు శాఖల అధికారులతో టాస్కోర్స్ కమిటీలు ఏర్పాటు చేసి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

ఈ కమిటీల్లో వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నందున రైతులకు మేలురకం విత్తనాలు ఏ రకంగా ఉంటాయి నకిలీ విత్తనాలు ఎలా ఉంటాయి అనే విషయాన్ని పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసుకునేటప్పుడు ఏమాత్రం అనుమానం వచ్చినా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని టాస్క్ ఫోర్స్ కమిటీలు రైతులకు సూచిస్తున్నాయి. రైతు వారం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అధికారులు రైతులకు సూచనలు ఇస్తున్నారు. మే నెలాఖరు నుండి వానాకాలం



2 లో..



2వ పేజీలో..

# రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి

**ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు**

**నల్గొండ రూరల్ మే 06, ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే క్రమంలో మూడవ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సు కు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించాలని, ప్రత్యేకించి ఆయా భూములకు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతోపాటు, అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు.

# చెరువు మట్టి.. కొల్ల గొట్టె

- యదేచ్ఛగా సాగుతున్న నల్లమట్టి తరలింపు
- అక్రమార్కుల చెరలో చెరువులు
- నిబంధనలు తుంగలో తొక్కుతున్న అక్రమార్కులు
- జిల్లా సరిహద్దులు దాటుతున్న మట్టి తరలింపు
- అధికారుల అండదండలతో కోట్లల్లో మట్టి దందా
- అనుమతులు లేని వాహనాల్లో మట్టి అక్రమ రవాణా
- మోట కొండూరులో పోలీసులకు వద్దు హ్యాండెడ్ గా దొరికిన వాహనాలు
- తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత
- అర్ధరాత్రి వేళల్లో జోరుగా అక్రమ రవాణా
- నిద్రమత్తులో జోగుతున్న అధికారులు

**ఇటుక బట్టీల కోసం మిషన్ కాకతీయ పేరుతో అనుమతులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో చెరువుల మట్టిని అక్రమంగా తవ్వి తరలించే మట్టి మాఫియా రోజు రోజుకీ రెచ్చిపోతోంది. ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పేరును అడ్డుపెట్టుకుని, ఇటుక బట్టీల అవసరాల కోసం భారీ ఎత్తున నల్లమట్టిని తరలిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. నిబంధనలను పూర్తిగా పక్కనబెట్టి, చెరువులను స్వార్థ ప్రయోజనాల కోసం ఖాళీ చేస్తున్న అక్రమార్కుల దందా కోట్ల రూపాయల స్థాయికి చేరింది. జిల్లాలోని పలు మండలాల్లో చెరువుల పునరుద్ధరణ పేరుతో అనుమతులు పొందిన కొందరు, వాటిని దుర్వినియోగం చేస్తూ అనుమతించిన పరిమితిని మించి మట్టిని తవ్వుతున్నారు.



2 లో..

# నకిలీ విత్తనాలపై నజర్

## మొదటి పేజీ తరువాయి..

వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయి. మొదటి విడత దుక్కులు దున్నడం రైతులు ప్రారంభిస్తారు. ఈ క్రమంలో ఇక విత్తనాలు మార్కెట్లోకి వస్తాయి. రైతులు కొనుగోలు ప్రారంభిస్తారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువగా పత్తి, వరి సాగు చేస్తారు. వరి తర్వాత అత్యధిక ఎకరాల్లో పత్తి సాగు చేస్తారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల ఎకరాల్లో సాగు చేయగా ఈసారి కూడా అంతకుమించి ఎకరాల్లో సాగు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు సాగు ప్రణాళికను ఖరారు చేస్తారు. అందుకు అనుగుణంగా విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతారు. అనుమతులు లేని విత్తనాలను అమ్మేందుకు గ్రామాల్లోకి వచ్చే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారుల సూచిస్తున్నారు. గత సంవత్సరం జూన్ మాసంలో సూర్యపేట జిల్లాలో పోలీసులు నిఘా పెట్టి నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. సుమారు 25 క్వింటాళ్ల పత్తి విత్తనాలను పట్టుకొని అందుకు బాధ్యులైన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా 180 కిలోల బీటీ 3 విత్తనాలను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, రాష్ట్రాల నుండి నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేస్తుంటారు. రహస్య ప్రదేశాల్లో భద్రపరిచి పేరున్న కంపెనీల ప్యాకెట్లను నింపి విత్తనాలను అమ్మకాలు చేస్తుంటారు. ఈ విషయంలో రైతులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని టాస్క్ ఫోర్స్ కమిటీలు సూచిస్తున్నాయి. ఇప్పటికే మండల, డివిజన్ స్థాయిలో టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 468 గ్రామపంచాయతీలు, నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. పట్టణ, మండల కేంద్రాల తో పాటు పలు గ్రామాలలో కూడా లైసెన్స్ కలిగిన ఎరువుల షాపు డీలర్లు ఉన్నారు. వారి ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాలను రైతులకు అమ్మేలా చర్యలు తీసుకుంటారు. అంతేకాకుండా ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ద్వారా కూడా విత్తనాలను రైతులకు సరఫరా చేస్తారు. ఇప్పటికే టాస్క్ ఫోర్స్ కమిటీలు ఎరువుల దుకాణాల్లో, ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేస్తున్నారు. విత్తనాలకు సంబంధించి సూచనలు కూడా ఇస్తున్నారు. వానాకాలంలో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా సూర్యాపేట జిల్లాలో అక్రమ రవాణా నిర్మూలనకు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో 7 చెక్ పోస్టులు ఏర్పాటుచేసి 24 గంటలు విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ వచ్చి పోయే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయనున్నారు. పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఉంచింది. మోతే పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిళ్లగూడెం టోల్గేట్ వద్ద అంతర్ జిల్లా చెక్పోస్ట్ జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు. వాహనాలను తనిఖీ చేయడంతో పాటు చెక్పోస్ట్ రికార్డులను కూడా పరిశీలించారు. అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాల్లో ఏడు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ చెక్ పోస్టుల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తుల కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచామన్నారు. ధాన్యం, ఇసుక, రేషన్ బియ్యం, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్ట తనిఖీలు కొనసాగుతున్నట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడే ఎంతటి వారినైనా వదిలేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణా నిర్మూలన నేపథ్యంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా అరికట్టేందుకు జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు ఉపయోగపడనున్నాయి.

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

**నాణ్యమైన ఎరువులు, విత్తనాలను మాత్రమే సరఫరా చేయాలి**

**వానాకాలం ఎరువులు, విత్తనాలు సన్నద్ధతపై టాస్క్ ఫోర్స్ సమావేశం**

**పాల్గొన్న కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం, మే 6 ప్రభాతవార్త:**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల రైతుల వారోత్సవంలో భాగంగా విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన, వానాకాలం సీజన్‌కు సంబంధించిన ఎరువుల సన్నద్ధతపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం బుధ వారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన నిర్వహిం చబడింది. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, సంబం ధిత శాఖల అధికారులు, విత్తనాలు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 6,59,743 ఎకరాల్లో సాగు కొనసాగుతుందని తెలిపారు. ఇందులో సుమారు 2.25 లక్షల ఎకరాల్లో పత్తి, 1 లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, 1.75 లక్షల ఎకరాల్లో వరి పంటలు సాగు అవుతున్నాయని వివరించారు. గత సంవత్సరం జిల్లాలో అధిక దిగుబడులు సాధించామని, ఈ వానాకాలంలో కూడా అదే స్థాయిలో ఉత్పత్తి లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరిం చాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ అంకిత్ స్పష్టం చేశారు. రైతుల నమ్మకాన్ని నిల బెట్టే విధంగా ప్రతి డీలర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గుర్తింపు పొందిన సంస్థల నుంచే విత్తనాలు, ఎరువులను సేకరించి ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు పారదర్శకంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయి ంచడం వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఉండకూడదన్నారు. ఎరువుల నిల్వలు, సరఫరాపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని పేర్కొంటూ జిల్లా, మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు, నాణ్యత లేని ఎరువులు సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... విత్తనాలు, ఎరువుల సరఫరా ఎంతో సున్నితమైన అంశమని, డీలర్లు బాధ్యతాయు తంగా వ్యవహరించి కొరత రాకుండా చూడాలని సూచించారు. జిల్లా అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ నుండి రైతులు ఇక్కడికి వచ్చి ఎరు వులు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్కువ ధరకు లభిస్తాయని భావించి నాణ్యత లేని విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉండవచ్చని, అలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. గత సంవత్సరంలో జిల్లాలో ఐదు నకిలీ విత్తనాల కేసులు నమోదయ్యాయని, ఈసారి అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# చెరువు మట్టి .. కొల్లగొట్టి

## మొదటి పేజీ తరువాయి..

అసలు అనుమతులు చెరువుల శుద్ధి, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు మాత్రమే ఉన్నప్పటికీ, వాటిని వ్యాపారంగా మార్చి మట్టిని ఇటుక బట్టీలకు విక్రయిస్తున్నారు. దీంతో చెరువుల సహజ నిర్మాణం దెబ్బతింటోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ మోటకొండూరు, రామన్నపేట, పోచంపల్లి తదితర మండలాల్లో నిబంధనలను తుంగలో తొక్కుతూ చెరువు మట్టిని దర్జాగా అనుమతులు లేని వాహనాల్లో ఇతర ప్రాంతాలకు బహాటంగా రవాణా చేస్తున్న అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువయ్యారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల వలిగొండ మండలంలో అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్నారని ఆ మండల స్థానికులు కొంతమంది జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఫిర్యాదు దారులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా నల్లమట్టి (బ్లాక్ సోయిల్)కు మార్కెట్లో భారీ డిమాండ్ ఉండటంతో, అక్రమ రవాణా మరింత పెరిగింది. జిల్లాలో తవ్విన మట్టిని సరిహద్దులు దాటి ఇతర జిల్లాలకు తరలించడం సాధారణమైంది. అనుమతులు లేని ట్రాక్టర్లు, టిప్పర్లు రాత్రి వేళల్లో వరుసగా చెరువుల నుంచి మట్టిని తీసుకెళ్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మోటకొండూరు మండలంలో ఇటీవల పోలీసులు అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను పట్టుకోవడం ఈ దందా తీవ్రతను బయటపెట్టింది. అనుమతులు లేకుండా, రికార్డులు లేకుండా మట్టిని తరలిస్తున్న వాహనాలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాయి. అనుమతులు లేని వాహనాలతో అడ్డగోలుగా నల్ల మట్టి తరలుతోందనడానికి నిలువెత్తు నిదర్శనం ఇదే .అయినప్పటికీ, కొన్ని చోట్ల అధికారుల అండదండలతో ఈ దందా నిరభ్యంతరంగా కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అన్నట్లు, ఎవరికి తోచినట్లు వారు చెరువుల్లోకి యంత్రాలను దింపి మట్టిని తవ్వేస్తున్నారు. చెరువుల గర్భభాగం లోతుగా తవ్వడంతో భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థం దెబ్బతినే ప్రమాదం ఉంది. రైతులకు నీటి కొరత ఏర్పడే పరిస్థితులు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. చెరువుల వద్ద ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం, చెక్‌పోస్టులు సక్రమంగా పనిచేయకపోవడం మాఫియాకు అనుకూలంగా మారింది. అధికారులు నిద్రమత్తులో ఉన్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, కొందరు కొందరు అధికారులు ఈ దందాలో భాగస్వాములై ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతుల పేరుతో తీసుకున్న మట్టిని పక్కదారి పట్టించి, అక్రమంగా విక్రయించడం ద్వారా కోట్ల రూపాయలు సంపాదిస్తున్నట్లు సమాచారం. వాస్తవంగా జిల్లా అధికారుల నుంచి పొందిన అనుమతుల్లో పేర్కొన్న వాహనాల్లోని మట్టిని రవాణా చేయాలని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల్లోపు మాత్రమే తవ్వకాలు జరపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఆవేవీ క్షేత్రస్థాయిలో అమలు నోచుకోవటం లేదన్న ఆరోపణలు లేకపోలేదు. జిల్లా వ్యాప్తంగా ఈ అక్రమ మట్టి దందాపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల సంరక్షణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు, అనుమతుల ఆడిట్ వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ ఇరిగేషన్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. లేకపోతే, చెరువులు పూర్తిగా అక్రమార్కుల చెరలోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆయా గ్రామాలలోని భూములకు అనుగుణంగా పంటలు వేసేందుకు జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైతే ఒక డ్రైవ్ లా భూముల సారవంతం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పుడే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని, మార్కెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుందని అన్నారు. రైతులు ఒకే పంటను పండించకుండా అన్ని రకాల పంటలు పండించాలని, ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు, కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటలు పండించాలని చెప్పారు. ముఖ్యంగా పంటల సాగుతో పాటు, పండించిన పంటల ద్వారా అధిక లాభాలు పొందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు వినియోగించుకొని పంటలు నిల్వ చేసుకోవడం ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని అన్నారు. వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా, డిమాండ్ ఉన్న సన్న బియ్యం ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు. రైతు సంక్షేమంలో భాగంగా తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిని రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సుముఖ వ్యక్తం చేసిన నేపథ్యంలో నాబార్డ్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు ఎలాంటి పాస్ పుస్తకాలు లేకుండా ఆన్లైన్లో భూభారతి వివరాల ఆధారంగా లోన్లు మంజూరు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ ను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. రైస్ మిల్లర్లు, లారీలు, వర్షం, తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని, మిల్లర్లు, హమాలీలు తదితర సమస్యలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, ఆర్ !! బి శాఖ మాత్యులతో మాట్లాడి చర్చించి సమస్యలన్నీ అధిగమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతంధాన్యం తరలించేందుకు 900 లారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కేవలం 20 రోజులలో 3 లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నామని, ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం మిల్లులలో అన్లోడింగ్ సమస్య లేదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఆర్ !! బి మంత్రితో పాటు, జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షి స్తున్నారని, వారం, పది రోజుల్లో దాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రైతులు ఎల్లప్పుడూ వరినే సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ ద్వారా అందించే పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నరాజు, సహదేవరెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు.

## వట్టికోట ఆళ్వారు స్వామి పేరిట నిర్మించనున్న ముఖద్వారానికి శంకుస్థాపన

### నల్లగొండ ఆర్డీవో యానాల అశోక్ రెడ్డి

**శాలిగౌరారం, ప్రభాత వార్త .మే 06,** గ్రంథాలయోద్యమ రూపశిల్పి, మాధవరం ముద్దుబిడ్డ వట్టికోట ఆళ్వారు స్వామి పేరిట శాలిగౌరారం మండల మాధవరం గ్రామ పరిధిలో జాతీయ రహదారి 365 పక్కన నిర్మించనున్న ముఖద్వారానికి నల్లగొండ ఆర్డీవో, అదనపు కలెక్టర్ యానాల అశోక్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టికోట ఆళ్వారు స్వామి నిజాం రజాకార్ల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప మహనీయుడని తెలిపారు. గ్రంథాలయోద్యమం ద్వారా తెలంగాణ ప్రజల్లో జ్ఞానోదయం కలిగించి సమాజ మార్పుకు బలమైన పునాది వేసిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఆయన జీవితం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆళ్వారు స్వామి పేరిట ముఖద్వారం నిర్మించడం గర్వకారణమని, ఇది భవిష్యత్ తరాలకు ఆయన సేవలను గుర్తు చేసే చిహ్నంగా నిలుస్తుందని ఆర్డీవో అన్నారు.



గ్రామాభివృద్ధి, సాంస్కృతిక గుర్తింపును పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం మాధవరం సర్పంచ్ తోటకూరి పరుశురాములు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండారి శివ, జీపీఓ టేకుల యాదగిరి, వార్డు మెంబర్ ఇందనూరి శ్రీను, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

### డబ్బులు అడిగినందుకే హత్య చేసిన యువకుడు

### ఏడాదిన్నర తర్వాత వృద్ధురాలి హత్య కేసులో నిందితుని అరెస్ట్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 05** నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సంవత్సరంన్నర క్రితం జరిగిన వృద్ధురాలి హత్య కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. బుధవారం స్థానిక నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ జిల్లా డీఎస్పి కొలను శివరామిరెడ్డి కేసు కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన కొలను కార్తిక్ (24), అప్పుగా తీసుకున్న రూ.1.18 లక్షలు తిరిగి ఇవ్వమని ఒత్తిడి చేయడంతో కోపంతో రెబ్బ జానకమ్మ (72) అనే వృద్ధ మహిళను హత్య చేసి, ఆమెపై ఉన్న బంగారు నగలను దోచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. 2024 ఆగస్టు 2 న రాత్రి ఇంట్లోకి చొరబడి హత్య చేసి, అనంతరం హోండా లివో బైక్‌పై పరారైన నిందితుడు అప్పటి నుంచి తప్పించుకుంటూ వచ్చాడు. బుధవారం గ్రామానికి వస్తున్నాడన్న సమాచారంతో పక్కా పథకం ప్రకారం పోలీసులు నార్కట్‌పల్లిలో అతడిని అరెస్ట్ చేశారు. నేరంలో ఉపయోగించిన బైక్‌ను సీజ్ చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి తెలిపారు. ఈ కేసును ఛేదించిన నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ విష్ణుమూర్తి మరియు వారి బృందాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. చిన్న చిన్న విషయాలకు నేరాలకు పాల్పడకుండా సామరస్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు.

## చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### : విప్ బీర్ల అయిల య్య



**గుండాల, మే 6 (ప్రభాతవార్త):** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రభుత్వం కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రానికి వచ్చిన రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అయిలయ్య, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. రైతులు తమ ఇబ్బందులను వివరించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు సభలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తూ ప్రజలను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని కేటీఆర్‌పై మండిపడ్డారు. గత పదేళ్లపాటు రైతులను విస్మరించిన వారు ఇప్పుడు రైతు సభల పేరుతో నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీల మేరకు రుణమాఫీ అమలు చేసి సుమారు 25 లక్షల మంది రైతులకు ఉపశమనం కల్పించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగుతోందని, రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేక ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని అయిలయ్య పేర్కొన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై గౌరవం లేకుండా మాట్లాడటం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనె వంతల విమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు ద్యావ కృష్ణారెడ్డి, నూనె ముంతల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు పొన్నగాని నారాయణ, డాక్టర్ పొడిచెట్టి వెంకన్న, సుధాగాని రామచంద్రయ్య పాల్గొన్నారు.

## మాదారం పీఏసీఎస్ పర్సన్ ఇంఛార్జిగా మురళి బాధ్యతల స్వీకరణ

శాలిగౌరారం, ప్రభాత వార్త .మే 6,



ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) చైర్మన్‌ల పదవీకాలం పొడిగించిన నేపథ్యంలో శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి బుధవారం ప్యాక్స్ పర్సన్ ఇంఛార్జిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరోమారు రైతులకు సేవ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉందని, ఎల్లవేళలా అందు బాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. అనంతరం పలువురు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

హైకోర్టు ఉత్తర్వుల మేరకు మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ గా కొమిరెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్ లను తొలగించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు హైకోర్టు సింగిల్ విండో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించే వరకు పాత చైర్మన్లకే బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా హై కోర్ట్ ఆదేశాల మేరకు సింగిల్ విండో చైర్మన్ గా తిరుపతిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## నాటిన ప్రతి మొక్కను బిడ్డలా కాపాడుకోవాలి

కట్టంగూర్, మే 6, ప్రభాతవార్త,



కట్టంగూరు మండల కేంద్రంలోని 10వ వార్డు పరిధిలో వార్డు సభ్యురాలు అయితగోని సైదమ్మ బుధవారం నర్సరీలను, మొల కెత్తుతున్న చెట్లను పరిశీలించారు. వార్డులో హరితహారం కార్యక్రమం లో భాగంగా నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీలో పెరుగుతున్న మొక్కల పరిస్థితిని ఆమె స్వయంగా పరిశీలించారు. మొక్కలకు నీరు, ఎరువులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలు సైదమ్మ మాట్లాడుతూ మన వార్డును పచ్చదనంతో నింపడమే మన లక్ష్యం. నాటిన ప్రతి మొక్కను బిడ్డలా కాపాడుకోవాలని, నర్సరీలో ఉన్న మొక్కలను జాగ్రత్తగా పెంచి వర్షాకాలంలో నాటేందుకు సిద్ధం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు.

## పశువుల అక్రమ రవాణా లారీని పట్టుకున్న పోలీసులు

### 45 ఆవుదూడలను లారీ లో తరలింపు

### వెలిశాల చెకపోస్ట్ వద్ద తనిఖీ, పట్టుబడిన లారీ



**తిరుమలగిరి మే 6 ప్రభాతవార్త.** అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 7 అంతరాష్ట్ర, అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు నిరంతరంగా తనిఖీలు చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపినారు. దీనిలో భాగంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి వెలిశాల గ్రామం వద్ద సూర్యాపేట జిల్లా, మహబూబాబాద్ జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ నందు తనిఖీలు నిర్వహిస్తుండగా చెక్ పోస్ట్ పోలీసులు రాజమండ్రి నుండి వస్తున్న లారీలో 45 కోడెదూడలను గుర్తించడం జరిగినది అన్నారు. అక్రమ రవాణాకు గురైన దూడలను స్వాధీనం చేసుకొని అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై తిరుమలగిరి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు . అక్రమ రవాణా వెనుక ఎలాంటి వ్యక్తులు ఉన్న ఎవరిని వదిలిపెట్టమని పోలీసులు హెచ్చరించారు.ఈ తనిఖీలో స్థానిక ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు

## చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ



**నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:**

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గా కొల్లు రామారావు, పాలకవర్గం బుధవారం బాధ్యతలు చేపట్టారు. నూతన పాలకవర్గాలను ఎన్నిక చేసేంతవరకు పాత పాలకవర్గాలనే కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో పాత పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. జిల్లా సహకార సంఘం అధికారి కోర్టుకు సంబంధించిన ఉత్తర్వులను స్థానిక సహకార సంఘం సీఈవోకు పంపగా చైర్మన్, డైరెక్టర్లకు అందజేయగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో యువత నడవాలి



**మునగాల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. మండల పరిధిలో సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందించారని అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లూరీ ముత్యాలు సార్, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్ ,వెంకన్న, శివ పాల్గొన్నారు.

## కన్నుల పండుగ విగ్రహ ప్రతిష్టాపన

**మునగాల ,ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**

తిమ్మారెడ్డి గూడెంలో కన్నుల పండగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు వేదమంత్ర పండితో చరణ మధ్య ధ్వజస్తంభారోహణ, శివలింగ ప్రతిష్టాపన, నంది ప్రతిష్టాపన ఏర్పాటు చేశారు. గత నాలుగు రోజుల్లో గ్రామంలో నిష్టతో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. శివాలయం వద్దకు వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామానికి చేరుకున్న ఆడపడుచులతో బంధుమిత్రులతో ఒక్కసారిగా గ్రామం కిక్కిరిసిపోయింది. పూజా కార్యక్రమంలో భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 5000 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీని వెంటనే రద్దు చేయాలి

**తుర్కపల్లి ,మే 6 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులను కష్టాలు పెడుతూ పనికి దూరం చేస్తున్న ఈ కేవైసీ ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం ములకలపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు రెండు పూటలా అన్నం పెడుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జిరాంజీ చట్టాన్ని తేవడం చాలా దారుణమని వెంటనే ,ఇట్టి నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు 200 నుండి 250 రూపాయలు రావడం లేదని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీని 11 మందితో ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా కొక్కొండ లింగయ్య, కార్యదర్శిగా కోట నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పోతరాజు జహంగీర్ , వెంకటేశం, సిలువేరు పెంటయ్య, గుండెబోయిన వెంకటేశం, కోట వినోద, కోట అలివేలు లక్ష్మీ, మిర్యాల రామచంద్రయ్య, పోచయ్య ,పుష్ప, మల్లమ్మ, చింటూ, పవన్ పాల్గొన్నారు

## ఆర్టీవో కార్యాలయం ప్రారంభం




**.. కోదాడ, మే 6, ప్రభాతవార్త :**

మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల ఆర్టీవో యూనిట్ కార్యాలయం గుడిబండ గ్రామంలో గల ప్రభుత్వ స్థలంలో కి మార్చబడి బుధవారం సదరు కార్యాలయాన్ని నల్గొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలన్నీ సొంత భవనాల్లో పనిచేయాలనే లక్ష్యంతోచర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్టీవో కార్యాలయాలకు స్థలాల ఎంపికతో పాటు భవనాల నిర్మాణం కూడా కొనసాగుతోందన్నారు. ఇకపై కోదాడ పరిధిలోని అన్ని ఆర్టీవో సేవలు ఇక్కడి నుంచే అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని తమకు అవసరమైన సేవలను సులభంగా పొందాలని సూచించారు. కార్యాలయం త్వరగా పూర్తి కావడానికి కృషి చేసిన కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలానిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్ద కొండల్ మృతి బాధాకరణం



**చిలుకూరు, మే 6, ప్రభాతవార్త**

మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన బి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగటి పెద్ద కొండల్ మృతి బాధాకరమని ఆయన మృతి బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, బుధవారం మృతుని ఆర్థిక దేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు, మృతుని కుటుంబ సభ్యుల ఓదార్చి సానుభూతిని తెలియజేశారు, నివాళులర్పించిన వారిలో బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీనివాస్, నాయకులు హరిమల్ల హరిబాబు, పండ్ల గోపి, బెల్లంకొండ కాశి, గుంజ వెంకన్న, పిల్లుట్ల నాగేశ్వరరావు, నాగటి రాములు, పిల్లి వీరబాబు, పిల్లి యాదగిరి, జానకి రాములు, లింగయ్య తదితరులు ఉన్నారు.

## హరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలి

**మునగాల, మే 6, ప్రభాతవార్త :**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనసభ పక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు హాజరవుతారన్నారు. మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. అనంతరం కోదాడ పట్టణంలో మధ్యాహ్నం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:**

వేసవిలో తమ పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని ఈత కోసం బావుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఎస్సై అజయ్ కుమార్ సూచించారు. పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. వేసవిలో గేదెలను వదిలిపెట్టకూడదని అన్నారు. బయటకు వదిలిపెడితే ప్రమాదాల సంభవించే అవకాశం ఉందని అంతేకాకుండా గేదెలు దొంగతనానికి గురవుతాయని పేర్కొన్నారు. విద్యుత్ మోటార్లకు సంబంధించి సామాగ్రి వేసవిలో గృహాల వద్ద భద్రపరుచుకోవాలన్నారు. బావులు, కాల్వల పై విద్యుత్తు మోటార్లను, సామాగ్రిని వదిలి వేయకూడదని సూచించారు.




## పార్టీ బలోపేతానికి కృషి

**నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన పల్లపు శ్రీను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. మొదటినుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ వివిధ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారు. పార్టీ మారకుండా అధికారంలో ఉన్న, లేకపోయినా పార్టీలోనే కొనసాగుతూ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేసినందున పార్టీ అధిష్టానం గుర్తించి తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించింది అని శ్రీను అన్నారు. పార్టీలో కష్టపడే వారికి తప్పనిసరి గా గుర్తింపు ఉంటుందన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు తన వంతు కృషి చేస్తా అన్నారు. కార్యదర్శిగా నియమించడం పట్ల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం ప్రకటించారు. తన నియామకానికి సహకరించిన మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, మండల కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, నాయకులు చిల్లంచర్ల సత్యనారాయణ, ఏపూరి సుధీర్, గుండు శ్రీనివాస్, నాగరాజు, విజయ రామారావు, గోపీనాథ్ పాల్గొన్నారు

## స్వీయ గణన పూర్తి చేసుకోవాలి

**నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:**

జన గణనకు సంబంధించి స్వీయ గణన గడువు ఈనెల 10న ముగుస్తున్నందున ప్రతి ఒక్కరు కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని తాసిల్దార్ సూరయ్య కోరారు. మొబైల్ యాప్ లేదా పోర్టల్ లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ మేరకు విస్తృతంగా ప్రచారం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి వివరాల నమోదు అవసరం అన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉన్నందున స్వీయ గణన పూర్తి చేసుకోవాలన్నారు.

## ప్రత్యేక తరగతుల నిర్వహణ

**నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. జూన్ 5 నుంచి 11 వరకు అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నందున ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 173 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. మార్చి14 నుంచి ఏప్రిల్ 13 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు జరిగాయి. 12,351 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 12,178 మంది ఉత్తీర్ణులయ్యారు. 173 మంది ఫెయిల్ కావడంతో వారంతా పాస్ అయ్యేలా కార్యచరణ రూపొందిస్తున్నారు. ఎక్కువ మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, సైన్స్, గణితంలో ఫెయిల్ అయ్యారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు ఆ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకత రాతలకు హాజరు కావాలని సమాచారం అందజేశారు. ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు నేరుగా లేదా వీలును బట్టి వాట్సాప్ ద్వారా ముఖ్యమైన అంశాలను వివరించడంతో పాటు చదువుకునేలా వారి సందేహాలను నివృత్తి చేయాలి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎక్కువగా ఉంటే పాఠశాలలకు రప్పించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## కొండాపురంలో నేడు విద్యుత్ అంతరాయం

**చిలుకూరు, మే 6, ప్రభాతవార్త :**

చిలుకూరు సబ్ స్టేషన్ పరిధిలోని కొండాపురం గ్రామంలో గురువారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# రైతును రాజు చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి. మే 6. ప్రభాతవార్త




ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతును రాజును చేయాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వ నడుస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు మార్కెటింగ్ శాఖ ప్రగతి నివేదిక కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వ నడుస్తుందని అన్నారు. రూ. లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరి వేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. సమావేశానికి ముందు జాతీయ గీతాలాపన అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ రంగంలో నూతన పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేశారు అలాగే వ్యవసాయంలో ఏ పంటలు ఏ వాతావరణంలో పండించాలో అలాగే రైతు బీమా సబ్సిడీ పథకాలు పంట రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ,తుంగతుర్తి, మద్దిరాల,నూతనకల్, తహసిల్దార్ లు దయానందం, సబిత, నూతనకల్ శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్ కుమార్,ఏఈఓ లు, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,తుంగతుర్తి మద్దిరాల నూతనకల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగటి రవి, పచ్చిపాల వెంకన్న, నల్లు రామచంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో రైతు మాస ఉత్సవ కార్యక్రమం

తిరుమలగిరి మే 6 ప్రభాతవార్త.



99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజు చామంతి నరేష్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ మరియు పిఎసిఎస్ బ్యాంకు సంయుక్తంగా నిర్వహించిన రైతు వారోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. మొక్కజొన్న రైతుల కోసం ఈ సంవత్సరం ప్రభుత్వంతో మాట్లాడి తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. కమిషన్ ఖరీదారులు సక్రమంగా వ్యాపారం చేయాలని సూచించారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ రేవంత్ సర్కార్ రైతు సర్కార్ అని రైతులకు రుణమాఫీ,పంటలు మార్పిడి సౌకర్యం, విత్తనాలు మరియు ఎరువులు సబ్సిడీ సన్నాళ్లకు 500 బోనస్, ఉచిత కరెంట్, రైతు బీమా, రైతు బంధు ఇలాంటి పథకాలతో రైతులను ఆదుకుంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పి ఎస్ సి ఎస్ కమిటీ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ మరియు కోపరేటివ్ బ్యాంకు సిబ్బంది రైతులు పలువురు పాల్గొన్నారు

## బుడ్డా రెడ్డి గూడెం గ్రామంలో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమ మహోత్సవం.

గుర్రంపోడు, మే 06, ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని బుడ్డారెడ్డి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో బుధవారం వేదాగమ పండితులు అన్నెపర్తి శివాజీ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు,బాజా భజంత్రీల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట,నవగ్రహ ప్రతిష్ట మరియు శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్



కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని దేవాలయ కమిటీ తరఫున శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింగం బాలకృష్ణ,మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాస్,ఉప సర్పంచ్ వంశీ,వార్డు సభ్యులు,దేవాలయ కమిటీ సభ్యులు,మండల నాయకులు,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## ఆరోగ్యం జాగ్రత్త.. విశ్రాంతి తీసుకోండి.

అనంత రెడ్డికి జానా పరామర్శ.

త్రిపురారం,మే 6. ప్రభాతవార్త:.



మండల కాంగ్రెస్ నాయకులు అనుముల అనంతరెడ్డి హృద్రోగ సంబంధ సమస్యలతో బాధపడుతూ చికిత్స తీసుకొని విశ్రాంతి తీసుకుంటున్నఆయనను బుధవారం సి.ఎల్.పి మాజీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అనంతరెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆరోగ్యం జాగ్రత్త.విశ్రాంతి తీసుకోండి. ఆందోళన చెందకుండా ప్రశాంతంగా ఉండాలన్నారు. వయో భారంతో ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వాటిని అధిగమించేందుకు ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానవత్ భాస్కర్ నాయక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, పార్టీ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, మార్తి భారత్ రెడ్డి, ఆలంపల్లి జానయ్య, కసిరెడ్డి నరేష్,అనుముల వెంకటరెడ్డి, బైరెడ్డి వెంకటరెడ్డి, పి.బి రవి, పి.బి శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, హుస్సేన్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట రూరల్,06 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్యుములోనింబస్ మేఘాల ప్రభావం వల్ల రానున్న మూడురోజుల పాటు ఉరుములు మెరుపులు, వడగల్లతో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ సూచించింది, అని జిల్లా ఎస్పీ నర్సింహ అన్నారు.ధాన్యం ఆరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట మండల పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామ శివారులో ధాన్యం ఆరబోసిన రైతులతో ఎస్పీ మాట్లాడి జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు. ఆరబోసిన ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తపడాలి అని సూచించారు. పంట తడవకుండా టార్ఫలిన్ కవర్లు, పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఎండ వేడి వల్ల వడదెబ్బకు గురికాకుండా రైతన్నలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ధాన్యం నీటిలో తడిస్తే నాణ్యత తగ్గుతుందని రైతులు నష్టాల బారిన పడే అవకాశం ఉంది కావున ముందస్తుగానే ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు మార్కెట్లకు తరలించి అమ్ముకోవడం మంచిదని సూచించారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ రజనీకాంత్

సూర్యాపేట రూరల్, మే 06 ప్రభాతవార్త



రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా బుధవారం సూర్యాపేట మండల పరిధిలోనియం డ్లపల్లి రైతు వేదికలోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా అగ్రికల్చర్ సైంటిస్ట్ డాక్టర్ రజనీకాంత్ హాజరైఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాల్సిందేనని తెలిపారు. రైతులు అవసరం మేరకు రసాయనాలు వినియోగించుకుంటూ ప్రకృతిని రక్షించాలని తెలిపారు. పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని అన్నారు.మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాలు పండించి అధిక ఆదాయము పొంది మరియు, సేంద్రీయ పద్ధతులు పాటించి ఆరోగ్యమైన ఆహారాన్ని ఆస్వాదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్త యస్ శ్రీనివాస్,సర్పంచ్ తాటిపాములసుధీర్,ఉప సర్పంచ్ ఉయ్యాల ఆదినారాయణ,ఆత్మ వైస్ చైర్మన్ పంతంగి మల్సూర్,మెంబర్ జయమ్మ , ఇఫ్కో ఆఫీసర్ శరత్,ఏఈవో ఝాన్సీ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి

భువనగిరి రూరల్ ప్రభాతవార్త

సర్పంచ్ అతికం అరుణ లక్ష్మి నారాయణ గౌడ్ భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామ సర్పంచ్ అతికం అరుణా లక్ష్మీనారాయణ గౌడ్ పై నమాత్ పల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు ఎల్లంల జంగయ్య యాదవ్ ఇటీవల తప్పుడు ఆరోపణలు చేసి పత్రికలకు ఎక్కడంతో స్పందించిన సర్పంచ్ బుధవారం గ్రామ ప్రజల సమక్షంలో బహిరంగ సమావేశం ఏర్పాటు చేశారు. గంటల తరబడి ఎదురుచూసినప్పటికీ గ్రామస్తుల సమక్షంలోకి హాజరు కాకపోవడంతో ఆయనపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చి నిరూపించాలని వారు కోరడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఓటమి జీర్ణించుకోలేక అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో కూడా ప్రజలు క్షమించరని మరోసారి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లంల బాల మల్లేష్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బబ్బురి రమేష్ గౌడ్,కంబాలపల్లి ఆంజనేయులు యాదవ్, కొండాపురం సుధాకర్,పబ్బతి రాములు, మల్లేష్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో కాడెద్దు మృతి

అడ్డగూడూరు, మే6 (ప్రభాత వార్త):

అడ్డగూడూరు మండలం చిన్నపాడిశాల గ్రామానికి చెందిన రైతు లొడగ్గి మల్లయ్యకు చెందిన కాడెద్దు విద్యుత్ షాక్‌కు గురై బుధవారం మృతి చెందింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతిరోజులాగే పశువులను మేత మేపించి తన పశువుల పాకలో కట్టి ఇంటికి వెళ్లాడు. అయితే మరుసటి రోజు ఉదయం వెళ్లి చూడగా కాడెద్దు తాడు తెంపుకొని సమీపంలోని తన వ్యవసాయ బావి పరిసరాలకు వెళ్లింది. అక్కడ ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మేత మేస్తున్న సమయంలో అనుకోకుండా విద్యుత్ వైర్లకు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన కాడెద్దు విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని, ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతు మల్లయ్య వాపోయారు.సంబంధిత అధికారులు స్పందించి తగిన పరిహారం అందించాలని ఆయన కోరారు .



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**చింతపల్లి,మే6,ప్రభాతవార్త:**

రైతు సంక్షేమమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు.బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే క్రమంలో మూడవరోజు మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించాలని,ప్రత్యేకించి ఆయా భూములకు అనుకూలంగా ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతోపాటు,అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు.పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పుడే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని,మార్కెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై



ఉంటుందని అన్నారు.రైతులు ఒకే పంటను పండించకుండా అన్ని రకాల పంటలు పండించాలని,ప్రస్తుత వ్యవసాయ పద్ధతులు,కొత్తగా వస్తున్న మార్పులపై దృష్టి సారించి మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా పంటలు పండించాలని చెప్పారు. వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా,డిమాండ్ ఉన్న సన్న బియ్యం,ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు.ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని,ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.రైస్ మిల్లర్లు, లారీలు,వర్షం,తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని, మిల్లర్లు, హమాలీలు తదితర సమస్యలను ఎమ్మెల్యే బాలు నాయక్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకారశాఖ సొసైటీలద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ఎమ్మార్వో విజయలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్యగౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,స్థానిక సర్పంచ్ కాసరపు శ్వేత శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నల్ల సుధాకర్‌రెడ్డి,ఆర్ఐ సునీత,మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, అంగిరేకుల గోవర్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి ముషావర్,హనుమా నాయక్,నేరటి వెంకటయ్య,కట్ట మహేష్,గుణమోని కొండల్,అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు అందజేత

**చండూరు,మే6,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపల్‌కు చెందిన మహమ్మద్ నజీర్ కుమారుడు అయాన్ అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్సకోసం చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకుల ద్వారా తన కుటుంబ బాధను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి తెలియపరచగా,బాధితుడికి ఎమ్మెల్యే 2,50,000/ రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించారు.బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్స్,కాంగ్రెస్ నాయకుల సమక్షంలో



అయాన్ తండ్రి నజీర్‌కు అందజేశారు.బాధితుని తండ్రి అయిన మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ తనకు ఉన్న ఇద్దరు పిల్లలు అనారోగ్యంతో ఉన్నారని, గత నెల 20వ తేదీన మా అమ్మాయికి 2,50,000/ రూపాయలను అందించారని, మళ్లీ బుధవారం మా బాబుకు 2,50,000/ రూపాయల ఎల్‌ఓసిని అందించారని, మొత్తం 5,00,000/ రూపాయల ఎల్‌ఓసిని 15 రోజుల వ్యవధిలో అందించి మా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుతున్న దేవుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అని,తమ కుటుంబం ఎప్పుడు ఆయనకు రుణపడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న,కల్మికొండ పారిజాత జనార్ధన్,కటకం రమేష్,బుషిపాక వాసు,కో ఆప్షన్స్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, షరీఫ్, వెనాగుండాల వెంకన్న,భీమనపల్లి శేఖర్,పున్న ధర్మేందర్,పన్నాల లింగయ్య,భూతరాజు వేణు,ఐతరాజు మల్లేష్,పున్న సైదులు,నల్ల సత్యనారాయణ, గజ్జల కృష్ణారెడ్డి,లతీఫ్,కిరణ్,బోడ వెంకటేశం,బోడ విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్‌గా వెంకటయ్య బాధ్యతలు స్వీకరణ

**చింతపల్లి,మే6,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పిఎసిఎస్ చైర్మన్‌గా లింగంపల్లి వెంకటయ్య బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్‌ల పదవీకాలం పొడిగించడంతో పాత పిఎసిఎస్ చైర్మన్లకు మళ్ళీ బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పలువురు అయనను సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.లింగంపల్లి వెంకటయ్య మాట్లాడుతూ రైతులకు సేవ చేసే భాగ్యం మళ్లీ మా పాలకవర్గానికి రావడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా అధికారులతో మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన తెలిపారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఎమ్మెల్యే బాలు నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాయాన్నారు.ఘడియగౌరారం పిఏఎస్ఎస్



నుండి రైతులకు దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ సహకారంతో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్ళు చేస్తూ,రైతులకు సకాలంలో ఋణాలు అందిస్తానని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో సహకారసంఘం వైస్ చైర్మన్, డైరెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## పిఏసిఎస్ పాలకవర్గం మరోసారి బాధ్యతలు స్వీకరణ

**నాంపల్లి,మే6,ప్రభాతవార్త:**

ప్రభుత్వం ఆదేశాల మేరకు గతంలో ఇచ్చినటువంటి జీవోను కొట్టివేస్తూ మళ్ళీ పాత పాలకవర్గాన్ని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో మళ్ళీ పాత పిఏసిఎస్ పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది.మరల ఈ బాధ్యతను స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని,రైతులకు సేవ చేసే భాగ్యం మళ్లీ మాకు రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని పాలకవర్గం తెలిపారు.రైతులకు ఎలాంటి సమస్య రాకుండా అధికారులతో



మాట్లాడి ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సింగల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి,డైరెక్టర్స్ ఏరెడ్ల వెంకటరెడ్డి,ఆదిరెడ్డి,తావూరియా బెల్లి సత్తెయ్య, యాలాద్రి సత్యనారాయణ,హరీష్,కార్యాలయ సిబ్బంది సీఈవో నితీష్ కుమార్,రైతులు పాల్గొన్నారు.అనంతరం వారు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శిచారు. రైతుల సమస్యలు తెలుసుకుని,వాటి పరిష్కారం కొరకై ఆర్డిఓ,ఎమ్మార్వోతో మాట్లాడారు. లారీలు త్వరగా వచ్చే విధంగా చూడాలని అధికారులను కోరారు.అదే విధంగా వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

## ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం

**చండూరు,మే6,ప్రభాతవార్త:**

చండూరు వాటర్ ట్యాంక్ దగ్గర బస్‌స్టాప్ ఏర్పాటు చేసి, బస్సులు నిలిచేలా చేయాలని మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆర్టీసి డిఎంను కోరారు. మున్సిపల్‌లో గల ఆర్టీసీ బస్టాండుకు ప్రతిరోజు అనేక బస్సులు వస్తు, పోతుంటాయని,అందులో కొన్ని బస్సులు నల్గొండనుండి చండూరుకు వచ్చే లోకల్ బస్సులు చండూరు బస్టాండ్‌లోనే ప్రయాణికులను దింపుతున్నాయని,చండూరు బస్టాండ్ వాటర్ ట్యాంక్ సెంటర్‌కు దూరంగా ఉంటుందని,దీనివలన ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని,లోకల్ బస్సులన్నీ చండూరు వాటర్



ట్యాంక్ దగ్గరికి వచ్చి ప్రయాణికులని దింపాలని,ఉదయం నల్లగొండకు వెళ్లే బస్సులు వాటర్ ట్యాంక్ దగ్గరకు వచ్చి ప్రయాణికులను ఎక్కించుకొని వెళ్లాలని నల్గొండ డిపో మేనేజర్ రమణకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన నల్లగొండ డిపో మేనేజర్ రమణ రెండు రోజుల్లోనే ఇట్టి సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారని అన్నారు.మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు కటకం రమేష్,బుషిపాక వాసు,కో ఆప్షన్ మెంబర్ కల్లెట్ల చంద్రకళ మారయ్య,గజ్జల కృష్ణారెడ్డి,బోడ విజయ్,తదితరులు ఉన్నారు.

## మునుగోడు వార్త

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**చండూరు రూరల్,మే6,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్ లక్కినేనిగూడెంకు చెందిన పాశం యాదగిరిరెడ్డి బుధవారం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన గృహప్రవేశం కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు దోటి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు. ఆయన వెంట ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరు శేఖర్ రెడ్డి,చొప్పరి లింగయ్య,సామ సత్తిరెడ్డి, పాశం పెద్ద వెంకటరెడ్డి,పాశం వెంకట్‌రెడ్డి,పాశం శివారెడ్డి, పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు...

**మర్రిగూడ,మే6,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో అర్హులైన ఎస్సీ అభ్యర్థులకు ఎస్సీ కార్పొరేషన్ నుండి రుణాలు పొందేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో జిసి మున్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బుధవారం మర్రిగూడ విలేకరులతో మాట్లాడుతూ అభ్యర్థులు తమ వెంట దరఖాస్తు ఫారం,కులం,ఆదాయం, విద్యారత ధ్రువీకరణ పత్రాలను తీసుకుని మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం సంబంధిత అధికారుల ఇంటర్వ్యూలో పాల్గొనవలసిందిగా ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అర్హులైన అభ్యర్థులను కోరారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌కు పాము కాటు..

**మర్రిగూడ,మే6,ప్రభాతవార్త:**



గ్రామపంచాయతికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ ట్రాక్టర్ డ్రైవర్‌కు పాము కాటు వేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే మర్రిగూడ మండలం అజ్జలాపురం గ్రామానికి చెందిన భూషిపాక నర్సింహా విధి నిర్వహణలో భాగంగా పశువులకు నీటి సదుపాయం కలిపించి పనిచేస్తుండగా,ఆకస్మాతుగా పాము కాటు వేసింది.వెంటనే స్థానికులు గమనించి అస్వస్థతకు గురైన ఆయనను గ్రామస్థులు సమీప ప్రభుత్వ ఆసుపత్రికి మర్రిగూడకు తరలించారు.అక్కడి వైద్యులు వెంటనే చికిత్స ప్రారంభించారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటనలో గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యం ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామస్థుల తెలిపిన ప్రకారం పంచాయతీ పరిధిలో రోడ్డు దుస్థితి చెత్త,పొదలు,చెట్ల కొమ్మలు తొలగించకుండా వదిలేయడంవల్ల పాములు విస్తరిస్తున్నాయని,దీనిపై సర్పంచ్ ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ముందుగానే పరిసరాలను శుభ్రం చేసి ఉంటే ఇలాంటి ప్రమాదం జరిగేదికాదు అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై అధికారులు దృష్టి సారించాలని,బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త. మే 6,**

రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం నకిరేకల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నుముక అని, రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రైతు భరోసా, ఉచిత విద్యుత్, పంట బీమా, కనీస మద్దతు ధరతో కొనుగోళ్లు వంటి పథకాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దళారుల జోక్యం లేకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. అనంతరం రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సాగునీరు, విత్తనాలు, ఎరువుల సమస్యలపై రైతులు లేవనెత్తిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని



స్పష్టం చేశారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్. డి. సి. సి. బ్యాంక్ నకిరేకల్. చిట్యాల. కట్టంగూర్. తాటికల్. కేతపల్లి. శాలి గౌరారం. నార్కట్పల్లి. ఎల్లారెడ్డిగూడెం. చిట్యాల. ఎలిమినేడు .గుండ్రంపల్లి. చైర్మన్లు. నకిరేకల్ పి.ఎ.సి.ఎస్. సీ.ఈ.వో .శీలం నాగరాజు. సీ.ఈ.వోలు. మార్కెట్ కమిటీ. చైర్పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, వెలిమినేడు పీఏసీఎస్ పర్సన్ ఇంచార్జ్ ఏనుగు రఘుమారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు జానీ మియా .పురుషోత్తం, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త .మే 6,** నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.6 కోట్ల పట్టణ అభివృద్ధి నిధులతో చేపట్టనున్న సీసీ రహదారులు, మురుగు కాల్వలు, స్వచ్ఛ భారత్ నిధుల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో ఆధునిక ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో నకిరేకల్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి ఆర్థిక విధ్వంసం సృష్టించిందని విమర్శించారు. అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను తీసుకొచ్చి అభివృద్ధిని వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు. పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. కేరళలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో విజయం సాధించిందని, ఈ విజయానికి రాహుల్ గాంధీదే ప్రధాన క్రెడిట్ అని, సీఎం రేవంత్ రెడ్డికి కూడా సగం క్రెడిట్ దక్కుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, మార్కెట్ చైర్పర్సన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, గాజుల సుకన్య శ్రీనివాస్, పోతుల రవీందర్. గడ్డం స్వామి. ఏ.ఈ. గౌతమ్ రాజ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం ఎగుమతులు వేగవంతం చేయాలి

## ఈ నెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**చిట్యాల రూరల్, మే 6, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎగుమతులు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు, చిన్నకాపర్తి, ఆరెగూడెం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సీపీఎం, రైతు సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాలు, తరుగు పేరుతో రైతులు దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతులకు సరిపడా లారీలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు. లారీలు ధాన్యం లోడ్‌తో వచ్చినప్పటికీ మిల్లర్లు సకాలంలో దిగుమతి చేసుకునే పరిస్థితి లేదని, దీంతో లారీ డ్రైవర్లు, యజమానులు వాహనాలు పంపేందుకు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. అలాగే రైతులకు టార్పాలిన్లు లేకపోవడంతో వర్షాలు పడితే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. రైస్ మిల్లుల యజమానులు వివిధ కారణాలు చూపుతూ తాలు, తరుగు పేరుతో తూకంలో కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 11న సీపీఎం



రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మెట్టు నర్సింహా, లడే రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, పంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు వీరమళ్ళ వెంకన్న, రూపని ఇద్దయ్య, ఊడుగు సత్తయ్య, అరూరి శంభయ్య, దేశబోయిన నర్సింహా, ఆడపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చలకాని వెంకన్నకు ఘన సన్మానం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 05** రెండవసారి హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన చలకాని వెంకన్న నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా, పట్టణ నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాండ్ర మాజీ ఉపసర్పంచ్ అడ్వకేట్ తరాల శ్రీశైలం, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బింగి కొండయ్య, మాండ్ర మాజీ సర్పంచ్ దొండ రమేష్, వార్డ్ మెంబర్ మట్టిపల్లి శీను, ఆల్డాస్ మహేష్, ఇట్టబోయిన మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఆత్మీయ వీడ్కోలు, ముగింపు సభలో ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త .మే 06,** నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు, ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మున్సిపల్ పాలకవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి, సేవలను కొనియాడారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో పాలకవర్గం పాత్ర ప్రశంసనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పారిశుద్ధం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు రూ. 15 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చేవగోని రజిత శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ .రంజిత్ కుమార్. వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వార్షికోత్సవం సందర్భంగా పేదలకు అన్నదానం

**నార్కెట్ పల్లి, ప్రభాతవార్త మే 05**



నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ ఏజెన్సీ కంపెనీ 3సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంస్థ నిర్వాహకులు మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 100 మందికి నిరుపేదలకు, నిస్సహాయులకు,బాటసారులకు, 551 రోజున అన్నదానం చేశారు. సంస్థ ద్వారా నిరుపేదలకు అన్నదానం చేయడం తమకే ఎంతో సంతోషాన్ని కలిగించిందని సంస్థ నిర్వాహకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండుటెండలో రోడ్డు మీద నిస్సహాయులు చాలామంది ఉన్నారు అని, మనమే చేయూత ను ఇవ్వాలి, మన ఇంట్లో చిన్న సంతోషకరమైన విషయం అయిన 10మంది పేదల ఆకలికీ తోడు కావాలి అని తమ కంపెనీ 3వ సంవత్సరం ద్వారా తెలుపుతున్నాం అని అన్నారు ప్రోప్రేటర్, మరియు పార్ట్నర్స్ పర్నె శ్రీనివాస్ రెడ్డి, యానాల పద్మ రెడ్డి,పాట్నర్స్ కొండేటి శ్రీనివాస్ రెడ్డి (బ్బు) మేడి భద్రయ్య, పర్నె శ్రీధర్ రెడ్డి, తెలిపారు. మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దైవ నాగరాజు చేస్తున్నటువంటి మహత్కార్యానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక ప్రయోజనాలు

## రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీర జ



**చిట్యాల రూరల్, మే ౦6, ప్రభాతవార్త :** అన్నదాతలు పంటల సాగు సమయంలో అధికంగా ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేయడం వల్ల అనర్థాలు జరుగుతాయని, అందరూ ప్రకృతి వ్యవసాయానికి అలవాటు పడితే సత్ఫలితాలు ఉంటాయని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. నీరజ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి గ్రామాల్లో రైతు సాధికార సంస్థ (ఆర్ వైఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 2024లో ఆయా గ్రామాల్లో నియమించిన ఈసీఆర్పీల పనితీరును సమీక్షించి, రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 22 రాష్ట్రాలు, 3 దేశాల్లో ఆర్ వైఎస్ఎస్ ద్వారా ప్రకృతి వ్యవసాయం విస్తరిస్తోందని తెలిపారు. రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులు కూడా ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని అనుసరించి యూరియా, డీఏపీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. భూమి సారాన్ని పెంచేందుకు ప్రకృతి వ్యవసాయం కీలకమని చెప్పారు. ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుమాయున్ యశ్వంత్ రెడ్డి, ఈసీఆర్పీలు రవితేజ, కోటేశ్వరరావు, రైతులు బండ నీరజ నరసింహ, మైల నరసింహ, గోపగోని కవిత కృష్ణయ్య, గోపగోని వెంకటేష్, శేఖర్, రెడపాక స్వామి, లగ్గోని మంగమ్మ, దేవరబోయిన రవి, బల్గూరి వెంకటేష్, బాతరాజు మల్లేష్, ఆవుల మల్లేష్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో నకిరేకల్ అభివృద్ధిలో గణనీయ పురోగతి

నకిరేకల్, ప్రభాత వార్త .మే 06,



బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ కాలం బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పల్లె విజయ్, చింత స్వాతి శివమూర్తిలకు శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టి, మంత్రి కేటీఆర్ సమర్థ నాయకత్వంతో నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధి వేగంగా ముందుకు సాగిందని పేర్కొన్నారు. కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధం, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పాలకవర్గం ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇస్తూ వాటి పరిష్కారంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులను సమర్థవంతంగా వినియోగించి వార్డుల వారీగా అభివృద్ధి జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. పారదర్శక పరిపాలనతో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారని పేర్కొంటూ, వారు చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాధగోని ధనలక్ష్మి నాగేష్ గౌడ్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ సోమ యాదగిరి విజయ్ రాచకొండ వెంకన్న గణేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అభినందనీయుడు పెద్ది బాలుగౌడ్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్

కట్టంగూర్, మే 5, ప్రభాతవార్త



నిరుపేద కుటుంబాలకు సేవా కార్యక్రమలే లక్ష్యంగా పనిచేస్తూ, పలు సామాజిక సేవా కార్యక్రమా లు నిర్వహిస్తున్న పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్ అభినందనీ యుడని కట్టంగూర్ మాజీ జెడ్పి టిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కట్టంగూర్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని బాలు గౌడ్ తో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ పెద్ది ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి పేదల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాలు గౌడ్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మ, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, సర్పంచులు బెల్లి సుధాకర్, ఇప్పలపల్లి అనితాశ్రీనివాస్, పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్, మల్లారం మాజీ సర్పంచ్ దాసరి సంజయ్ కుమార్, అంతటి శ్రీను, వడ్డె ఏసి సైదిరెడ్డి, బీరెల్లి ప్రసాద్, మేడి రాములు, నోముల వెంకటేశ్వర్లు, గోగు సైదులు, పోగుల సాయికుమార్, జిల్లా యాదయ్య, చీర రవి, శ్రీపాద రామకృష్ణ, చౌగోని జనార్ధన్ గౌడ్, పోగుల నర్సింహ్మ, చౌగోని సైదులు, ఐతగోని సైదులు, అంతటి నగేశ్, కళ్లెం నాగేశ్వరరావు, యర్కల రామచంద్రు, పోగుల తిరుమలేష్ గౌడ్, అంతటి రమేష్ గౌడ్, మేడి వెంకన్న, ఎరుకల మల్లేష్ గౌడ్, అంతటి సతీష్ గౌడ్, అంతటి రాము, అంతటి నరేష్ గౌడ్, పోగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలి

డిండి, మే 6, ప్రభాతవార్త,

డిండి మండల కేంద్రంలో ఏవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ హాజరై మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ల ద్వారా రైల్వే శాఖలోని ఖాళీగా ఉన్నా 2.75 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నియమాకాలు జరగడం లేదని, అదే సమయంలో 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయం యువతకు అన్యాయమని, అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన తెలియజేస్తున్నామని తెలిపారు. ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదు, ఆర్.ఆర్.బి. ఫలితాలు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి, ఉద్యోగాల కోత ఎందుకు చేస్తున్నారు, రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి,ళిళితీ ఫలితాల్లో తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రధానమంత్రిని కోరుతున్నామని, లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ లెటర్లన్నీ ప్రైమ్ మినిస్టర్ గారికి చేరేలా పంపించాలని పోస్ట్ ఆఫీస్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఫ్ మండల కోశాధికారి నాయక్ మధుకర్, ఎండీ ఆదిల్, బుషిపాక గోవర్ధన్, కళ్లెం సిద్దు, శశివరన్, రజినీకాంత్, కొండల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

# గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజుకు సన్మానం

నల్గొండ రూరల్ మే 05, ప్రభాత వార్త:



నల్గొండ మండలం గొల్లగూడెం పిఏసిఎస్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన ఆలకుంట్ల నాగరత్నం రాజు ను జిల్లా కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో గురువారం నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, తిప్పర్తి పిఏసిఎస్ చైర్మన్, నల్గొండ డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామ సర్పంచ్ బొంత రాములు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ ల పదవీకాలం పొడిగించడం చాలా అభినందనీయమని అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రైతుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసి వారికి డబ్బులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుక నారాయణ.

### దేవరకొండ మాజీ జెడ్పీటీసీకి దక్కిన అరుదైన గౌరవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు





**దేవరకొండ, మే ౦6, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ గుంజ రేణుక నారాయణ ని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. పార్టీ పట్ల ఆమె చూపుతున్న విధేయత, నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధారణ మహిళా కార్యకర్త స్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన తనను గుర్తించి, ఇంతటి గౌరవప్రదమైన పదవిని అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. పదవుల కోసం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వారికే కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఈ నియామకం ద్వారా మరోసారి నిరూపితమైందని ఆమె పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ చేరవేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దేవరకొండ ప్రాంతానికి చెందిన నాయకురాలికి రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




# బాధ్యతలు స్వీకరించిన పిఏసిఎస్ పాలకవర్గం

**బీబీనగర్, మే 4 (ప్రభాతవార్త):**
బీబీనగర్ మండలం పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి తో పాటు పాలకవర్గం బుధవారం ప్రభుత్వ ఆదేశాలను మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు. సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొదటి స్థానంలో నిలవడానికి ఆ దిశగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ మురళి రమణ, ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతు ఉత్పత్తి



దారుల సంస్థ ఇంచార్జ్ వెంకటరెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్, బ్రాంచ్ మేనేజర్ ఉదయశ్రీ, ఈవో శివకుమార్, డైరెక్టర్లు వాకిటి సంజీవరెడ్డి, సంకూరి నాగరాజు, జిట్టా నర్సిరెడ్డి, పంజాల సత్తయ్య గౌడ్, చింతల శ్రీనివాస్ రెడ్డి, సురకంటి బాల్ రెడ్డి, బద్దం అంజిరెడ్డి, బానోత్ మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘం బాధ్యతలు చేపట్టిన పాత పాలకవర్గం

**బొమ్మలరామారం మే 6 (ప్రభాతవార్త):**
సహకార సంఘం బాధ్యతలు పాతపాలకవర్గం కోర్టు తీర్పుతో బుధవారం చైర్మన్. వైస్ చైర్మన్. సహకార సంఘ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. పిఏసిఎస్ పాలకవర్గం వారి పదవీకాలం ముగిసిన వచ్చిన ప్రభుత్వం ఎలక్షన్ పెట్టకపోవడంతో పాటు ఎన్నికలతో సహకార సంఘం ఎలక్షన్ నిర్వహించకుండా నామినేటెడ్ పదవులుగా గుర్తించాలని ప్రభుత్వ ఆలోచనలను హైకోర్టు మొట్టికాయ వేయడంతో పాత పాలకవర్గమే మళ్లీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ సహకార బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏనుగు కొండల్ రెడ్డి. డైరెక్టర్లు ముదిగొండ సత్యనారాయణ పక్కీర్ శ్రీకాంత్ రెడ్డి. గుళ్ళపల్లి వెంకటేష్ గౌడ్. స్థానిక



సర్పంచ్ కట్టా ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్. మల్యాల సర్పంచ్ రమాదేవి శంకర్ మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 6 (ప్రభాతవార్త):**
ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొమిరె శ్రీకాంత్ అన్నారు. మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా టీబీ ముక్తభారత్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఆరోగ్య శిబిరాల ద్వారా అందరికీ ఆరోగ్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



ఈ సందర్భంగా 150 మందికి టీబీ స్క్రీనింగ్ నిర్వహించారు. ఇందులో 110 మందికి చెస్ట్ ఎక్స్ రే తీశారు. 20 మందికి స్పుటమ్ శాంపిల్స్ సేకరించారు. బిపి, షుగర్, క్యాన్సర్, టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోనిక రెడ్డి, ఆరోగ్య అధికారులు, సిబ్బంది జోష్నా, విజయ, సరస్వతి, భాస్కర్, ప్రభాకర్, శాంత కుమారి, పద్మజ, ఆశా వర్కర్లు ఉప్పలమ్మ, అనిత, భాగ్యలక్ష్మి, అరుణ, పద్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 4 (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. తక్కువ ధరకు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి ఎపీయం మీనా, పంచాయతీ కార్యదర్శి జాకీర్, సిసి శ్రీలత, వార్డు సభ్యులు కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, మంగ అశోక్, సోమ శివ, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, వివో అధ్యక్షురాలు సరిత, మమత, అలివేలు, లావణ్య తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు ఉత్తర్వులతో కొలువుతీరిన పిఏసిఎస్ పాలకవర్గం

**భువనగిరి రూరల్ మే 6 ప్రభాతవార్త**



రాష్ట్ర తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం,జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశాలతో ఆర్ సి నెంబర్.263/2025 ప్రకారం బుధవారం చందుపట్ల పిఏసిఎస్ సంగం అధ్యక్షులు మందడి లక్ష్మీనరసింహారెడ్డి, పాలక వర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బలుగూరి మధుసూదన్ రెడ్డి, సుబ్బూరు మహేందర్, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గంధమల్ల వెంకటేశ్వర్లు, చింతల వెంకటరెడ్డి, నల్ల లక్ష్మీ, భువనగిరి సావిత్రమ్మ తదితరులు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొలువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు

## ముఖ ఆధారిత గుర్తింపును రద్దు చేయాలి

**భువనగిరి రూరల్ మే 6 ప్రభాతవార్త**
వృద్ధాప్య పెన్షన్ల నిమిత్తం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ ఆధారిత గుర్తింపు ప్రక్రియ వల్ల వృద్ధులు, దివ్యాంగులు కార్యాలయాల వద్ద అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో గమనించిన వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెన్షన్ దారుల ముఖ ఆధారిత గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## భూ దానాలు చేశామే తప్ప ఆక్రమణలు చేయలేదు

**బొమ్మలరామారం, మే 6 (ప్రభాతవార్త):**
ప్రజల అవసరాల కోసం తమ సొంత భూములను దానం చేశామని, ఎప్పుడూ ప్రభుత్వ భూములను ఆక్రమించలేదని ప్రముఖ పారిశ్రామికవేత్త మాదిరెడ్డి మల్లారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తమపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. మల్యాల రెవెన్యూ పరిధిలోని 137 సర్వే నంబరులో 8 ఎకరాల 7 గుంటల భూమి తమ కుటుంబానికి చెందినదని, అది రికార్డుల ప్రకారం భౌతికంగా తమ ఆధీనంలోనే ఉందని తెలిపారు. జిల్లా సర్వేయర్ నిర్వహించిన సర్వేలో కూడా అదే నిర్ధారణ అయిందని, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి దీనిని ధృవీకరించారని పేర్కొన్నారు. మరోవైపు 124 సర్వే నంబరులో మొత్తం 104 ఎకరాల 27 గుంటల అసైన్మెంట్ భూమి ఉందని తెలిపారు. అందులో 7 ఎకరాలను 2022 సెప్టెంబర్ 30న అప్పటి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ అవసరాలకు కేటాయించారని చెప్పారు. అందులో 5 ఎకరాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, మిగతా 2 ఎకరాలు భవిష్యత్తు ప్రభుత్వ భవనాల కోసం కేటాయించారని వివరించారు. కళాశాలకు కేటాయించిన భూమిని తాము కబ్జా చేశామనే ఆరోపణలు పూర్తిగా అసత్యమని అన్నారు. తహసీల్దార్‌కు వచ్చిన ఫిర్యాదులపై జిల్లా సర్వేయర్ సర్వే చేయగా, ప్రస్తుతం కళాశాల భూమి 3 ఎకరాల 27 గుంటలు మాత్రమే ఉందని, 1 ఎకరం 13 గుంటలు తక్కువగా ఉన్నట్లు మ్యాప్ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ లోటు భూమికి తమ సర్వే నంబరు 137తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం సమాజానికి సేవ చేసిందని, తహసీల్దార్ కార్యాలయానికి 3 ఎకరాల భూమి దానం చేశామని, హనుమాన్ ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అయ్యామని, పేద విద్యార్థులకు సహాయం చేస్తూనే ఉన్నామని చెప్పారు. 124 సర్వే నంబరులో అసైన్మెంట్ భూములు వివిధ కులాలకు చెందినవారికి ఉన్నాయని, మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలకు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూమి ఎక్కడికి పోయిందో గుర్తించి తిరిగి చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఒకవేళ తాము తప్పు చేసి ఉంటే ఎలాంటి కేసులైనా పెట్టి భూమిని స్వాధీనం చేసుకోవచ్చని సవాల్ విసిరారు





## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**బీబీనగర్, మే 4 ప్రభాతవార్త**
:కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆయన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి



ఆధ్వర్యంలో మే 8,9,10 తేదీల్లో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువత కోసం గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కీర్తి రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ఎవరు కూడా నిర్వహించలేదని, దేశంలోని ప్రముఖ కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు రావడం గొప్ప విషయం అని అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కుంభం ఫౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గంలో నిరుద్యోగులు లేకుండా చూడాలని ఫౌండేషన్ చైర్మన్ ను కోరారు

# రైతులకు మెరుగైనసేవలు అందించాలి

మిర్యాలగూడ,మే 6. ప్రభాతవార్త:.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా వ్యవసాయ, సహకార శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన రైతు వారోత్సవ నియోజకవర్గస్థాయి అవగాహన సదస్సులో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల బ్యాంకులు,సహకార శాఖల బ్యాంకుల ఆధ్వర్యంలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక పంట రుణాలు అందించి సహకార రంగాలు ఎఫ్ వి ఏ ల ద్వారా రైతులకు సేవలను అందించడంతో పాటు పంటలకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులకు సకాలంలో తక్కువ వడ్డీతో సకాలంలో రుణాలు అందించడం పాటు వాటిని వారు సద్వినియో గం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మద్దతు ధరకు విక్రయించుకునేలా రైతులను చైతన్యం చేయడంతో పాటు వారికి



భూసార పరీక్షలు చేసి సేంద్రియ సాగు వైపు వారిని మళ్లించాలన్నారు. పంట మార్పిడి విధానాలపై వారికి అవగాహన కల్పించి అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ సహాయసంచాలకులు రుశేంద్రమణి, ఎంపీడీవో శేషగిరి శర్మ,, సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణ నాయక్, ఏఎంసీ సెక్రెటరీ వెంకన్న, సీసీ బ్యాంకు మేనేజర్లు కందుకూరి అలివేలు, సుగుణకుమార్ వివిధ మండలాల వ్యవసాయా ధికారులు, సహకార శాఖ అధికారులు, చైర్మన్లు, సీఈఓల జిల్లా అధ్యక్షులు పడిగపాటి వెంకట్ రెడ్డి, సీఈఓలు వెంకట్ రెడ్డి, సతీష్, సైదులు, రోహిత్, ఏఈవోలు అజ్మీరా సైదులు, నాయక్, రమేష్ నాయక్,షఫీ తదితరులున్నారు

## పీఏసీఎస్ చైర్మన్‌గా మళ్లీ బాధ్యతలు చేపట్టిన నిరంజన్ రెడ్డి

అడ్డగూడూరు, మే 6 (ప్రభాత వార్త):



హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) చైర్మన్ల పదవీకాలాన్ని పొడిగించడంతో అడ్డగూడూరు పీఏసీఎస్ చైర్మన్‌గా కొప్పుల నిరంజన్ రెడ్డి బుధవారం కార్యాలయ ఆవరణలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మరింత సేవ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం "99 రోజుల ప్రగతి పాలన-ప్రగతి నివేదిక"లో భాగంగా నిర్వహించిన వ్యవసాయ వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు పలు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించకుండా సేంద్రియ ఎరువులపై మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పాండురంగాచారి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, సీఈవో వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు

## గృహా వివరాల నమోదు సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

మిర్యాలగూడ మే 6 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండల పరిధిలో జనాభా గణనలో భాగంగా గృహ గణన 2026 లో భాగంగా సూపర్ వైజర్లు, ఎన్యూమరేటర్లకు గణన సామాగ్రిని తహసీల్దార్ పి. శ్రీనివాస్ బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గృహ వివరాలు సేకరణ నమోదుకై 20 మంది సూపర్వైజర్లు, 120 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. 157 హౌజ్ బ్లాక్లుగా ఏర్పాటు చేసి ఆయా బ్లాకుల్లో ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసి ముందు గృహ గణన చేసిన అనంతరం జనాభా గణన ఉంటుందన్నారు. ప్రతి ఆవాసాన్ని సందర్శించి గణన చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సహాయ గణాంక అధికారి పి.రవీందర్ రెడ్డి ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నిడమనూరు ప్రభాతవార్త మే 6



మండలంలోని మండల కేంద్రంలోనివ్యవసాయ మార్కెట్లో బుధవారంసోమవారిగూడెం గ్రామానికి చెందిన జానపాల నాగలక్ష్మిరూ.,26000/వేలు బరపటి పద్మ కు 13000/వేలు విలువ గల చెక్కులను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం లబ్ధిదారులకు అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అర్హత గల వ్యక్తులకు అందరికీ అందజేస్తుందని, సీఎంఆర్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమవారిగూడెం గ్రామ సర్పంచ్ చరక సంధ్య శ్రీనివాస్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## నర్సరీలో నాటిన మొక్కలను సంరక్షించాలి

బీబీనగర్, మే 4 ప్రభాతవార్త:

నర్సరీలో నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్. శోభారాణి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల కంపోస్ట్ షెడ్డు, నర్సరీ పరిసరాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీని ఎప్పటికప్పుడు సందర్శించి మొక్కలు ఎదిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పరిధిలో జరుగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాషిని తదితరులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలురసాయనాల వాడకాన్ని తగ్గించి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలి

తిరుమలగిరి సాగర్ మే 06 ప్రభాతవార్త

: వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపడుతున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని కంప సాగర్ నుంచి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. నళిని, జి స్వాతి బుధవారం కొంపల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో రసాయనాల వాడకాన్ని తగ్గించి సేంద్రియ సాగుపై అవగాహన తో పాటు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి నిచ్చే వంగడాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. ఎన్ .నళిని మాట్లాడుతూ వ్యవసాయంలో యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ సాగు విధానం అలవర్చుకోవాలని, వ్యవసాయానికి అవసరమయ్యే నీటి వనరులను పంటకు అనుగుణంగా వినియోగించి నీటిని ఆదా చేయడానికి బిందు సేద్యం మరియు తుంపర సేద్యం ద్వారా నీటి యాజమాన్యాన్ని చేపట్టవలసినదిగా రైతులకు సూచించారు. భూసార పరీక్ష ప్రాముఖ్యత మరియు పచ్చి రొట్ట ఎరువుల వలన కలిగే లాభాలను గురించి వివరించారు. ఉద్యాన శాఖ అధికారి మురళి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విధానం మరియు వివిధ ఉద్యాన పంటలలో సాగు మెలకువలను వివరించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సుస్మిత, సమీర్ పాషా, రామాంజనేయులు, ఉద్యాన విస్తరణ అధికారి జనార్దన్ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ వార్త



## ఆక్రమణలను తొలగించలేరా

మాడుగులపల్లి, మే 06 ప్రభాతవార్త



తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ఏప్రిల్ 18 నుంచి అమలులోకి వచ్చినప్పటికి, మండలంలోని పలు గ్రామా లలో ఆక్రమణలు,మురుగు నీటి వ్యర్థాలు రోడ్ల పైకి వస్తున్న, నిబంధనలను తుంగలో తొక్కి, మురుగు కాలువలను, దారిని ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడం లో, జరిమానా లు విధించడంలో పంచాయతీ కార్యదర్శి విఫలమయ్యారా, వాటికిళ్లకు లోనై చర్యలు చేపట్టడం లేదా...అనే అనుమానాలను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనా, పాము లపాడు గ్రామంలో దళిత వాడలో డ్రైనేజి పై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలనిజిల్లా కలెక్టర్ కు, డీపీవో,డీఎల్పీఓ, ఎంపిఓ,విన్నవించినా ఫలితం లేకపోవడం వలన రోడ్లపై మురుగు నీరు చేరి వాహన దారులకు అసౌకర్యం కలుగుతుందని, స్థాయిలో కంప్లెంట్ చేసి రోజులు గడుస్తున్నా,ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం పలు అపోహలకు తావిస్తోంద ని, ఇకనైనా మురుగు కాలువపై నిర్మించిన అక్రమ కట్టాడాన్ని తొలగించి మురుగు నీరు సాఫీగా వెళ్లేలా చూడాలని, గ్రామస్థులు కోరుతున్నారు

## సంఘ బంధం భవన నిర్మాణానికి భూమిపూజ

మాడుగులపల్లి, మే 06 ప్రభాత వార్త



మండలంలోని, చిరుమర్తి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద,10లక్షల రూపా యలతో సంగబంధం భవన నిర్మాణానికి, 15లక్షల రూపాయల నిధులతో సీ సీ రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటా చారి కొబ్బరికాయ కొట్టి పలు అభివృద్ధి పనులను ప్రాభించిన్నట్లు తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ నాతల కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి స్వామి, సంగబంధం అధ్యక్షురాలు కొండా సావిత్రమ్మ, కొండా నాగరాజు, అవి రెండ్ల వెంకన్న, తదితరులున్నారు

## వేసవిలో నీటి ఏద్దడి నివారణకు చర్యలు

మాడుగులపల్లి, మే 06 ప్రభాత వార్త



వేసవిలో నెలకొన్న నీటి ఏద్దడి నివారణకు, గ్రామంలో నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని పాములపాడు గ్రామంలో, జి పి నిధులతో బుధవారం బోరు వేయించి నట్లు,సర్పంచ్ కూనుకుంట్ల అంజయ్య తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ ఎల్మ మాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మాండ్ర గిరి యాదవ్, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, జి పి సిబ్బంది తదితరులున్నారు

# రైతును రారాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**నేరేడుచర్ల మే 6 ప్రభాతవార్త** రైతును రారాజు చేయడమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు, ఆయన బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాల ఆవరణలో ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యం లో మార్కెటింగ్ శాఖ ప్రగతి నివేదిక కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ అన్నదాతలకు మొట్టమొదటగా రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు, కేవలం రైతుబంధు ను బూచిగా చూపించి గత ప్రభుత్వం రైతులను నిర్వీర్యం చేసిందని విమర్శించారు, రుణమాఫీ, రైతు భరోసా తో పాటు వ్యవసాయ యంత్రాలు, మద్దతు ధరతో పాటు బోనస్ సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని పేర్కొన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రైతు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు, ప్రభుత్వం ఉచిత సన్న బియ్యం రేషన్ కార్డులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు, జూన్ రెండవ తారీకు నుండి అట్టడుగు బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతుందని వెల్లడించారు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయ లక్ష్మి నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయం పెంపొందించడానికి, ఉత్పాకత వృద్ధి, సాంకేతిక పరిజ్ఞాన విని యోగము, రైతుల సంక్షేమం కోసం పలు కార్య క్రమాలు , మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సరైన ధర మార్కెట్లో సదుపాయాలు మధ్యవర్తుల దోపిడిని అరికట్టే చర్యలను చేపడుతుందని పేర్కొన్నారు, ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి టి సన్నీ, మండల అభివృద్ధి అధికారి సోమ సుందర్ రెడ్డి, నేరేడుచర్ల పాలకీడు మండలాల వ్యవసాయ అధికారులు జావేద్, కళ్యాణ చక్రవర్తి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రహీం, సహకార బ్యాంక్ మేనేజర్ సతీష్, పశువైద్యాధి కారి నరేందర్, మండల విద్యాధికారి బాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, చెరువు సంఘం చైర్మన్ పెరబోయిన వీరయ్యమార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంజీవరెడ్డి, అందె రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, కొడాలి మట్టయ్య, కౌన్సిలర్లు నన్నెపంగా శ్రీనివాస్, ఇంజమూర్ శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యుడు అలక శ్రవణ్ రెడ్డి, సహకార సంఘం ప్రత్యేక అధికారి స్వామి, సహకార సంఘం ముఖ్య కార్యనిర్వాన అధికారులు శ్రీనివాస్ ,వెంకన్న, నాగరాజు, దిర్శించర్ల సర్పంచ్ బుర్రి శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రాచకొండ అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణతం ఆదిరెడ్డి, రణపంగా నాగయ్య, యరవ శ్రీను, ఘంట సైదులు, దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, మార్కెట్ సిబ్బంది, సహకార సంఘం సిబ్బంది రైతులు పాల్గొన్నారు

# పెంచిన సిలిండర్ ధర తగ్గించాలని ఖాళీ సిలిండర్ లతో రాస్తా రోకో

**నేరేడుచర్ల మే 5 ప్రభాతవార్త**




కేంద్ర ప్రభుత్వం పెంచిన వాణిజ్య సిలిండర్ ధర తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల లోని ప్రధాన కూడలి వద్ద ఖాళీ సిలిండర్ లతో రాస్తారోకో నిర్వహించారు ,ఈ సందర్భంగాసిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ వాణిజ్య సిలిండర్ ధర తగ్గించటం తో పాటు అన్ని మండల కేంద్రాల్లో డీజిల్ పెట్రోలు వంటగ్యాస్ కొరతను నివారించాలని డిమాండ్ చేశారు గ్యాస్ కొరత లేదంటూనే బ్లాక్ మార్కెట్లో వాణిజ్య సిలిండర్ ధర 6 వేలకు వంట గ్యాస్ సిలిండర్ 1600 కు విక్రయిస్తున్నారని ఆరో పించారు, ప్రస్తుతానికి వాణిజ్య సిలిండర్ ధర అమాంతంగా వేయి రూపా యలకు పెంచారని డీజిల్ పై పెట్రోల్ పై వంట గ్యాస్ పై కూడా ధరలు పెంచేందుకు కేంద్రం కసరత్తు చేస్తోందని తెలిపారు , ఈ రాస్తారోకోలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ,లక్ష్మి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ పడిశాల భిక్షం భరత్ కొండమ్మ అమరారపు ప్రమీల వెంకటమ్మ సరోజన పాల్గొన్నారు

# పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

**గరిడేపల్లి, మే 6, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరను వెంటనే తగ్గించాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పెంచిన ధరలకు నిరసనగా సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు మండల సిపిఐ ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేసి, బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వేచి చూసి ఫలితాలు రావడంతోనే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల తో పాటు గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై పెను భారం మోపిందని ఆరోపించారు. దేశం వెలిగిపోతుందని పేదరికం లేని దేశంగా భారత్ అభివృద్ధి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారంలో , విదేశీ పర్యటనలో మాట్లాడిన మాటలు అన్ని నీటి బుడగలేదని తెలిపోయిందన్నారు. దేశం వెలిగిపోతుంది అంటే పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరచడమేనా అని ఆయన ప్రశ్నించారు. అన్నింటి ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలను అణిచివేతకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారీలకు, దేశంలోని కార్పొరేట్ శక్తులకు, బడా బుర్జువా, భూస్వామ్య వ్యవస్థకు తలవంచిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా అణిచివేతకు గురి చేస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం పట్టించుకోకుండా నిత్యవసర వస్తువుల ధరలను పెంచి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపు తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తహసిల్దార్ స్రవంతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, చెవ్వ వెంకన్న, కుందూరు వెంకటరెడ్డి, షేక్ నబీ సాహెబ్, కొత్తపల్లి నర్సయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండ రుక్మిణమ్మకు నివాళులు



**హుజూర్ నగర్ టౌన్,మే 6 ప్రభాత వార్త :** హుజూర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ మాతృమూర్తి బెల్లంకొండ రుక్మిణమ్మ ఈనెల 3న మృతి చెందడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ బి ఆర్ఎస్ నియోజ కవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి బుధవారం అమర్ నివాస గృహంలో ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి నివా ళుల ర్పించారు. బెల్లంకొండ అమర్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, నేరేడువర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ చందమ ల్ల జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నేరేడుచర్ల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, చెన్నబోయిన సైదులు పాల్గొన్నారు.




# వైభవంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచేరువు మే 6 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో బుధవారం సంధర్భముగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, నరసింహాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన క్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహాసిమెంట్ పరిశ్రమకు దక్కిన ఫైర్ సేఫ్టీ ఎక్సెంట్ అవార్డు

**మేళ్ళచేరువు మే 6 ప్రభాతవార్త:**



స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్, మహాసిమెంట్ ప్రాంగణములో బుధవారం జరిగిన సమావేశములో పరిశ్రమ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహాసిమెంట్ పరిశ్రమకు ఫైర్ సేఫ్టీ ఎక్సెంట్ అవార్డు దక్కిన సంధర్భముగా పరిశ్రమలోని ఉద్యోగులకు, కార్మికులకు అందరికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పరిశ్రమలో జిరో అగ్నిప్రమాదాలు, అగ్నిప్రమాదాల నివారణకు తీసుకుంటున్న జాగ్రత్తలు పలుగ్రామాలలో అగ్నిప్రమాదాలను హుటాహుటిన అగ్నిమాపక వాహనములను తరలించి ప్రమాదములను అరికడుతున్న సంధర్భముగా అగ్నిమాపకశాఖ జిల్లా అధికారి కృష్ణారెడ్డి చేతులమీదుగా పరిశ్రమ జనరల్ మేనేజర్ శ్రీరామ్ ఫైర్ ఆఫీసర్ లక్ష్మయ్య అందుకున్నారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పాత కార్యవర్గం



**గరిడేపల్లి, మే 6 ప్రభాతవార్త :** హైకోర్టు ఇచ్చిన ఆదేశాలతో గరిడేపల్లి మండలంలోని కీతవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత వర్గం బుధవారం మరోసారి కొలువు తీరింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కమిటీలు రెండు నెలల క్రితం రద్దు అయిన విషయం తెలిసిందే. దీనిపై ఇటీవల హైకోర్టు పాత కమిటీలను కొనసాగిస్తూ సహకార సంఘాల బాధ్యత నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వడంతో కీతవారిగూడెం పాత పాలకవర్గం నూతనంగా బాధ్యతలు స్వీకరించింది. సహకార సంఘ చైర్మన్గా జుట్టుకొండ సత్యనారాయణ పదవి బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా బాల్ దూరి అంజయ్య, దాసరి నర్సమ్మ, బొల్లేపల్లి రామనాథం, జల వీరస్వామి, కడప రజిత, ముప్పారపు రామయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, కృష్ణ, నాగేశ్వరరావు, సుకన్యలు బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో కనకయ్య, సిబ్బంది దొంగల శ్రీనివాస్, పాలెల్లి అంజయ్య, నకరికంటే సాయిలు, కాట్రేవుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం..



**ఆలేరు, మే 6 (ప్రభాతవార్త):**
యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు సార్వత్రిక స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో ఆడాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఆరె మల్లేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, మదనపల్లి మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్ రెడ్డి రఘుపతి రెడ్డి, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు మామిడాల భానుచందర్ వార్డు సభ్యులు బొంకూరు మల్లేష్, బల్లెపు సంపత్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులున్నారు

## అరగంటలో అతలాకుతలం

**ఈదురు గాలుల వడగండ్ల వాన తెచ్చిన కడగండ్లు.**
**వరి, మామిడి రైతులకు కోలుకోని దెబ్బ.**




**రాజాపేట, మే 6 (ప్రభాతవార్త**
రాజాపేట మండలంలో ఈదురు గాలుల వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపంగా మారింది. కోట్ల రూపాయల వరి మామిడి వంటలు ధ్వంసమయ్యాయి. చేతికొచ్చిన పంట డబ్బు రూపంలో ఇంటికి వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్ర చేసి రైతుల కుటుంబాల్లో మట్టి కొట్టింది. మంగళవారం రాత్రి అరగంట కురిసిన ఈదురు గాలుల వడగండ్ల వాన రైతులకు నష్టాన్ని కష్టాన్ని తెచ్చి పెట్టింది. అప్పులు చేసి ఆరుగాలం శ్రమించి పండించిన వరి పంట నాశనమైపోవడంతో రైతు కుటుంబాల్లో కన్నీరే మిగిలింది. అధికారులు నిర్లక్ష్యం పాలకులు పట్టింపు లేని తనం కారణమంటూ రైతులు శాపనార్థాలు పెడుతున్నారు. మంగళవారం రాత్రి 10: 30 నుండి 11 గంటల వరకు అరగంట పాటు అకస్మాత్తుగా భారీ ఈదురుగాలుల వడగండ్ల వర్షం రావడంతో కోతకు ఉన్న వరి పంట నేలరాలిపోవడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రాశులుగా పోసిన కుప్పలు నష్టాలను తెచ్చిపెట్టడం, మామిడి తోటలోని నేల కాయలతో పరిచినట్లుగా రాలిపోవడం జరిగింది. అదే రాత్రి అన్నదాతల కుటుంబం పంటల దగ్గరికి వెళ్లి చూసి మట్టిలో కలిసిన చేతికొచ్చిన పంట చూసి లబోదిబోమంటూ రోదించారు. అధికారుల పాలకుల పట్టింపులేనితనాన్ని



విమర్శిస్తూ నోటికొచ్చినట్టుగా దూషణలు చేశారు. ప్రధానంగా సింగారం గ్రామ పరిధిలో ఈ ప్రభావం ఎక్కువగా ఉండడంతో చేనులోని పంట, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న 150 కి పైగా ధాన్యం రాశులు, నర్సాపురం పరిధిలో మామిడి తోటలోని చెట్ల కాయలు రాలిపోవడం పరిస్థితిని చూసినవారు అయ్యో పాపం అన్నారు.

## పిఎసిఎస్ నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకారం




**ఆలేరు, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త):**
ఆలేరు పిఎసిఎస్ నూతన పాలకవర్గం బుధవారం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా చైర్మన్‌గా మొగులగాని మల్లేష్‌కు సొసైటీ కార్యదర్శి వెంకట్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం చైర్మన్ మొగులగాని మల్లేష్ మాట్లాడుతూ.. సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం పాత పాలకవర్గానికే తిరిగి బాధ్యతలు అప్పగించడం హర్షణీయమని పేర్కొన్నారు. రైతులకు సొసైటీ సేవలు సమర్థవంతంగా అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పాలకవర్గం సమిష్టి నిర్ణయాల మేరకు సొసైటీ అభివృద్ధి కోసం చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం పాలకవర్గంతో ఉన్న చిత్రపటాలను సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, డైరెక్టర్లు కుక్క సిద్ధులు, గవ్వల నర్సింహులు, బిసా కృష్ణం రాజు, అరె మల్లేశం, దరెడ్డి శేఖర్ రెడ్డి, సుందర్ నాయక్, కోఆప్షన్ సభ్యుడు బండి ఉపేష్, సిబ్బంది ప్రభాకర్,సంజయ్, కార్తీక్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందచేత



**రాజాపేట మే 6 ప్రభాతవా**
రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామంలో బైకనీ రాజయ్య అనారోగ్యంతో మరణించగా కురుమ సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. కురుమ సంఘం నుండి అధ్యక్షులు దిడ్డిగ రమేష్, కుల పెద్దలు మీసా బాలయ్య, మీసా కిష్టయ్య ల ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు,కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## డీజిల్, పెట్రోల్ ధరలపై నిరసన




**రాజాపేట మే 6 ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం పేదలపై కపట ప్రేమ చూపిస్తున్నదని ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే ధరలు పెంచి పేద ప్రజలపై భారం మోపిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్,డీజిల్, పెట్రోల్ ధరలపై సిపిఐ నేతలు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ పెరుగుతున్న ఇంధన ధరలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని, పెట్రోల్, డీజిల్ ధరలు అధిక స్థాయిలో కొనసాగు తుండటంతో రవాణా ఖర్చులు పెరిగి సాధారణ ప్రజలపై నిత్యావసర సరుకుల భారం పడుతోందన్నారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందచేశారు. తరిగొప్పుల సిద్దులు, గంధమల రాజయ్య, గొల్లూరి రాములు, పాముకుంట రమేష్, గుంటి యాదగిరి పాల్గొన్నారు.




## స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ నరేందర్ రెడ్డి




**యాదగిరిగుట్ట మే 06 (ప్రభాత వార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహ స్వామి దేవస్థానం లో స్వామీ అమ్మవార్లను దర్శించుకున్న రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన కు ఆలయ అర్చకులు పూలమా లతో స్వాగతం పలికారు. గర్భాల యం లోని స్వామి అమ్మావార్ల కు ప్రత్యేక పూజలు చేశారు. బలిపీఠం వద్ద నమస్కరించు కున్నారు. వేద మండపం లో ఆయనకు వేద పండి తులు, అర్చకులు కలిసి ఆయనకు ఘనంగా ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈఓ భవాని శంకర్, డిఈఓ నవీన్ కుమార్, ఏఈఓ శంకర్ నాయక్, వాసం వెంకటేష్, ఆలయ ప్రధానార్చ కులు కాండూరి వెంకటాచా ర్యులు, సురేంద్రచార్యులు, శ్రీధరాచార్యులు, శ్రీనాదాచా ర్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ఆలేరు, మే 6 (ప్రభాతవార్త):**
రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమని భాస్కర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అర్హులైన లబ్ధిదారులకు వివరించి వినిపించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఒకే దఫాలో రెండు లక్షల వరకు రుణమాఫీ చేపట్టిన రేవంత్ సర్కార్ రైతు పక్షపాతి ప్రభుత్వమని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ హాల్‌లో హమాలీలు, రైతులకు తాగునీటి సౌకర్యం లేకపోవడం తమ దృష్టికి వచ్చిందని, త్వరలో ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశం లో మార్కెట్ కమిటీ సెక్రటరీ పద్మజ, డి ఎం ఓ సారంగపాణి, ఎఫ్ పి ఓ జిల్లా అధికారి పాండరి, డిసిసి బ్యాంక్ మేనేజర్ కావ్య, పిఎసిఎస్ సెక్రటరీ వెంకటేష్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిలుకు కిష్టయ్య, ఎగ్గిడి యాదగిరి,ఎఫ్ పి ఓ డైరెక్టర్ వస్పరి స్వామి, గుండ్ల గూడెం సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, దూసరి ఆంజనేయులు, మురళి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న

**యాదగిరిగుట్ట మే 06 (ప్రభాత వార్త ):**
రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నానని ఎంపీ వేం నరేందర్ రెడ్డి అన్నారు. యాదాద్రి లో స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్న అనంతరం



విలేకరుల తో మాట్లా డుతూ సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని ఆయన అన్నారు. అంతకు ముందు ఆయనకు స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికా రులు, ప్రజాప్రతిని ధులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ ను మార్కెట్ హబ్ గా తయారు చేస్తాం

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి.**

**సూర్యాపేట, మే 06, ప్రభాతవార్త:**

వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయి సమావేశం వ్యవసాయ ఉత్పత్తులు మార్కెటింగ్ అవకాశాలు పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం కోసం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని, 30 ఎకరాల స్థలంలో మార్కెట్ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పి కాలువలు తవ్వించిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిరుపయోగంగా వుందని, 90 లక్షల రూపాయల వ్యయంతో మార్కెట్ ను అందరికి అందుబాటులోకి తీసుకుని వస్తానని



చెప్పారు.సూర్యాపేట జిల్లా ను వ్యవసాయ ఉత్పత్తుల హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. జిల్లాలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పడుతుందని, వరి కి మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ కు 500 బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, భూసార పరీక్షల కేంద్రం త్వరలోనే నెలకొల్పుతామని అన్నారు. జిల్లాలో వరి తో పాటుగా రైతులు లాభసాటి పంటల సాగు పై దృష్టి సారించాలని అన్నారు.ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమని అన్నారు. దేశంలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువగా వుందని అన్నారు.కూరగాయల సాగు, ఉద్యానవన పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మార్కెట్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

**సూర్యాపేట, మే06, ప్రభాతవార్త:**



ఆర్మడ్ రిజర్వ్ నందు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న వెంకన్న, తిరుపతయ్య లు ఆర్ఎస్ఐ లుగా పదోన్నతి పొందారు. హెడ్ క్వార్టర్స్ నందు ఏఎస్ఐ గా పని చేస్తున్న రామకోటి ఎస్ఐ గా ప్రమోషన్ పొందారు, గరిడేపల్లి పీఎస్ నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న వెంకటయ్య ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందారు.బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పి నరసింహ ప్రమోషన్ పొందిన పోలీసు అధికారులకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎస్పీ వెంట ఏ ఆర్ డియస్పి నరసింహ చారి,ఆర్ ఐ అశోక్ కుమార్, సిబ్బంది ఉన్నారు

## అడివెంలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జాజిరెడ్డిగూడెం, మే 06 (ప్రభాత వార్త):**

జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కోసం ఐకేపీ పీపీసీ కేంద్రాన్ని తహసీల్దార్ బి. శ్రీకాంత్, ఏపీఎం రాంబాబు కలిసి ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని అధికారులు సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రేఖ బోయలపల్లి, సూర్యాపేట జిల్లా డీసీసీ జనరల్ సెక్రటరీ మడ్డి పద్మ, డీసీసీ ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి లకు రైతులు, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే తహసీల్దార్ బి. శ్రీకాంత్, ఏపీఎం రాంబాబు,



సీసీ, వీబీకే బొర్ర నవ్య, గ్రామ సర్పంచ్ కలకోట్ల శైలేందర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సంఘబంధం అధ్యక్షురాలు వజ్జ అండమ్మ, కార్యదర్శి బోళ్ల భద్రమ్మ, బొర్ర శైలేందర్, గ్రామ రైతులు కొమ్మునబోయిన వెంకన్న, వజ్జ పెద్ద రవి, పేరెల్లి ఉపేందర్, బండారి నాగరాజు, మన్నె సైదులు, మేడబోయిన యాదయ్య, చెరుకు జగన్, ఏనుగుల వీరభద్రం, నోముల ఉప్పలయ్య, హమాలి మేస్త్రులు బోళ్ల శీను, ఏనుగుల రవి, శతకోటి వెంకన్న (బుల్లెట్)తో పాటు గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వేసవిలో జాగ్రత్తలు పాటించాలి వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం, మే 06 (ప్రభాత వార్త):**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లి ఆధ్వర్యంలో తిమ్మాపురం ఐకేపీ సెంటర్లో మరియు ఉపాధి హామీ కార్మికులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. నగేష్ నాయక్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పనులు చేయాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలుగా చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత, పిట్టు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని వివరించారు.తరచూ మంచినీళ్లు త్రాగడం, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, పళ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు, టోపీ, గొడుగు వాడాలని, తేలికపాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని చెప్పారు. రోడ్లపై దొరికే



పానీయాలు తీసుకోవద్దని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఇంచార్జి సత్యనారాయణ, వెంకన్న, ఆశ కార్యకర్తలు సుధ, స్వరూప తదితరులు పాల్గొన్నారు

## వివాహ మహోత్సవానికి హాజరైన ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**జాజిరెడ్డిగూడెం, మే 06 (ప్రభాత వార్త):**



అర్వపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎస్ ఫంక్షన్ హాల్లో బుధవారం అర్వపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడు మేడి సంపత్ – చందన వివాహ మహోత్సవానికి ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ధారావత్ వీరన్న నాయక్, అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నజీర్, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్న మధుకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగెల్లి అరుణ్ కుమార్, భైరబోయిన మహరాజ్, గుగులోతు నాగు నాయక్, పడిదల రవి, నారాయణ ప్రవీణ్ రెడ్డి, లలిత్ కుమార్, బన్నీ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక లారీలు పట్టివేత



**తిరుమలగిరి మేజర్ మే 6 (ప్రభాతవార్త).**

అక్రమ రవాణా నిర్మూలనలో భాగంగా తిరుమలగిరి మండల పరిధిలో తొర్రూర్ వలిగొండ జాతీయ రహదారి పైన వెలిశాల ఎక్స్ రోడ్ వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా. బుధవారం రాజమండ్రి వైపు నుండి తొర్రూర్, తిరుమలగిరి మీదుగా హైదరాబాదుకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న లారీలను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుత్తా వెంకట్ రెడ్డి తెలిపారు

## నిలిచిపోయినధాన్యం కొనుగోలు రోడ్డెక్కిన రైతులు

**సూర్యాపేట రూరల్,06 ప్రభాతవార్త**

సూర్యాపేట మండ ల పరిధిలోని బలెంల గ్రామానికి చెందిన రైతులు బుధవారం ధాన్యం కొనుగోలు సమస్యతో ఆందోళన వ్యక్తం చేశారు. నెల రోజులుగా తమ పండించిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల్లో ఉంచినా ఇప్పటికీ అధికారులు కొనుగోలు



చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.మిల్లర్లు సిండికేట్గా మారి ప్రతి క్వింటాల్కు 6 నుంచి 7 కిలోల వరకు తరుగు పేరుతో ధాన్యాన్ని తగ్గిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో టార్పాల్ (తార్పులు) సదుపాయం కల్పించకపోవడంతో రైతులే సొంతంగా పట్టాలు తెచ్చుకొని ధాన్యాన్ని కాపాడుకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అయినప్పటికీ తమ సమస్యలను పట్టించుకునే నాథుడే లేకపోవడం బాధాకరమని వాపోయారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ధాన్యం కొనుగోలు చేసి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు

# లోకూర్ కమిషన్ రిపోర్ట్ ను ప్రజల ముందు ఉంచాలి

**సూర్యాపేట, మే 06 (ప్రభాత వార్త) :**

తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ చత్తిస్గడ్ పవర్ కొనుగోలు విషయంలో జస్టిస్ లోకూర్ కమిషన్ రిపోర్టును పబ్లిక్ లో పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం ప్రజలను మోసం చేయడమేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సొమ్ముతో పన్నుల రూపంలో వచ్చిన నిధులను పవర్ ప్లాంట్ల నిర్మాణంతోపాటు పవర్ కొనుగోలుకు ఖర్చు చేశారని ఈ విషయంలో అనుమానాలు రావడంతో లోకో కమిషన్ వేసినట్లు తెలిపారు. ఈ కమిషన్ అనేక అనుమానాలను వెల్లడించిందని ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం కలిసి చేస్తున్న దోపిడి బయటపడకుండా రిపోర్టును బహిర్గతం చేయకుండా సిబిఐ కి అప్పగిస్తుందన్నారు. లోకూర్ కమిషన్ రిపోర్టును పబ్లిక్ లో పెట్టాలని నాడు ఒక మెగావాట్ కొనుగోలుకు ఆరు కోట్ల 75 లక్షలు కాగా 10 కోట్లకు పెంచారని, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాల్సి ఉండగా ఏడు సంవత్సరాల సమయం పట్టిందని అన్నారు.ప్రజల సొమ్ముతో అవినీతి పాల్పడుతూ మెజార్టీ వర్గాలపై అప్పుల భారం మోపుతూ ప్రభుత్వాలు అవినీతికి పాల్పడుతున్నాయన్నారు. నాడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న జగదీశ్ రెడ్డి విద్యుత్ శాఖ మంత్రిగా అయిన తర్వాత 2014లో ఆయనకు ఉన్న ఆస్తులు ఇటీవల ఆయన సమర్పించిన అఫిడవిట్లో పెరిగిన ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తనపై వచ్చిన ఆరోపణలు రుజువు చేసుకొని అందుకు పూర్తి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్



చేశారు. ప్రజలకు కరెంట్ అందిస్తున్నామంటూ వేలకోట్ల రూపాయల దోపిడీ చేసిన జగదీష్ రెడ్డిని ఎందుకు కాపాడుతున్నారని అన్నారు. పదవులు కాపాడుకునే కుట్రలను ప్రభుత్వం చేస్తుందని రాజ్యాధికార పార్టీ ప్రజలను చైతన్యం చేసే ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి లోకూర్ కమిషన్ రిపోర్టును ప్రజల ముందు ఉంచి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఆర్పీ జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షుడు బొల్లె సైదులు, నాయకులు నేలచర్ల మధు ప్రజాపతి,బానోతు చాంప్లా,వట్టే లింగరాజు, పిడమర్తి ఉపేందర్, కాంటే కార్ రఘుమోహన్, ఆరాల రమేష్ యాదవ్, వల్లాల సైదులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల విశ్వాసంతో సీఎంగా ఎదిగిన రేవంత్ రెడ్డి

**మీరు కట్టిన ప్రాజెక్టులలో మీ కుటుంబానికి ఎంత వాట ఉందో చెప్పాలి**




**తుంగతుర్తి. మే 6. ప్రభాత వార్త.**

ప్రజా పాలన అప్రతిహతంగా కొనసాగుతుందని ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అభివృద్ధి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి కేటీఆర్ కు లేదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులను నయవంచన చేసిన నాయకులే నేడు రైతు సమరభేరి పేరుతో సభలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మీ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులలో మీ కుటుంబ సభ్యుల కు ఎంత వాట ఉందో ప్రజల ముందు చెప్పాలని సవాల్ విసిరారు. నాడు మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారులను అణిచివేసి వారిని దూరం పెట్టి మీ కుటుంబం పదవులు అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తం లూటీ చేసిందని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్ కు తెలివి లేదని మాట్లాడిన వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తోడబుట్టిన చెల్లెనే తెలివి లేదు? సోయి లేదనీ విమర్శిస్తుంటే సమాధానం చెప్పలేని దద్దమ్మవు నువ్వు అని అన్నారు. ఏరోజైతే టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ అని పెట్టారో ఆ రోజే మీరు మీ బొంద మీరే తొవ్వుకొని అందులో మీరు పడ్డారని అన్నారు. రైతులను కాపాడడానికి ప్రాజెక్టులు కట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గాని.. రేవంత్ రెడ్డి పైన గాని ఆచితూచి మాట్లాడకుంటే ప్రజలు తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ సెక్రటరీ సురేష్ కుమార, తహసిల్దార్ దయానంద్, అగ్రికల్చర్ ఏడిఏ రమేష్ బాబు,తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు రేగటి రవి, వివిధ మండలాల సర్పంచులు,అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్, ఆలేరు పట్టణంలో ఈ నెల 20న జరిగే తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే కళా ఉద్యమాలకు ప్రజానాట్యమండలి ఎప్పటికప్పుడు ముందుంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి కళాకారులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు నాటకాలు ప్రజా చైతన్య గీతాలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలపై చర్చించి భవిష్యత్తు



కార్యాచరణలు నిర్ణయించేందుకు ఈ మహాసభలు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్, సీపీఐ నారాయణపురం మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, బద్దుల సుధాకర్, మారగోని నాగరాజు, పల్లె గోపాల్ రెడ్డి, దాసరి అంజయ్య ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**బీబీనగర్, మే 4 ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని ముగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించారు. నాతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నెల రోజులకు పైబడి రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన కొనుగోలు ఆలస్యం చేస్తున్నారని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం తూకం వేసి ధాన్యం మిల్లుకు పోయిన పిదప బి గ్రేడ్ అని చెప్పడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మిల్లర్ల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బండారు శ్రావణ్ కుమార్, క్యా సాని శ్రీరాములు, సునీత, గోరుకంటి జగపతి, నరసింహ్మా, గుండెబోయిన మహేష్, అనసూయ, ఆకుల బిక్షపతి, ఏం జాల జయమ్మ, వడ్లకొండ రాములు, గోరుకంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.




## భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు

**మోతె, మే 6 ప్రభాత వార్త.**



..మండలంలోని మామిళ్లగూడెం గ్రామంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం గ్రామస్థులు రోజూ తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని బోర్లలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో అవి అరకొరగా మాత్రమే పనిచేస్తున్నాయి. దీంతో నీటి సమస్య మరింత తీవ్రమైంది. తాత్కాలికంగా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నప్పటికీ అది సరిపోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయాన్ని గత వారం రోజులుగా మిషన్ భగీరథ అధికారులకు తెలియజేసినా స్పందన లేకపోవడం గమనార్హం. సమస్యను తక్షణమే పరిష్కరించి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు

## చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ గా చింతల్ దామోదర్ రెడ్డి

**చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త.**



చౌటుప్పల్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్గా చింతల దామోదర్ రెడ్డి బుధవారం తిరిగి పదవి బాధ్యతలు చేపట్టారు. తెలంగాణా రాష్ట్ర హైకోర్టు 2020 సం లో ఎన్నుకోబడిన కమిటిలనే పునరుద్దించాలని, కొత్తగా ఎన్నికలు అయి కొత్త పాలక వర్గం వచ్చే వరకు పాత కమిటీలనే కొనసాగించాలని అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. రాష్ట్రభుత్వ ఆదేశానుసారనం జిల్లా సహాచార అధికారి ఉత్తర్వులు మేరకు చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కమిటి సభ్యులుగా చెన్నగోని అంజయ్య గౌడ్, బొరేం నర్సిరెడ్డి, గుండెపోయిన రూపమ్మ, క్రిష్ణ, వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, బొడ్డు పద్మ, సప్పడి వెంకటరెడ్డి, బాతరాజు సాయిలు, పానుగోతు సంవర్త, బాలరాజు, దుబ్బాక శశిధర్ రెడ్డిలు బాధ్యతలు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో సీఈవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**హాలియా, ప్రభాతవార్త, మే 6:**

అనుముల మండలం ఆలీ నగర్ కు చెందిన పరుచూరి మల్లీఖార్జునరావు గత కొంతకాలం గా కంటిచూపు సమస్య తో భాదపడుతున్నారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బంది ఉందనిఅమీర్ అలి ఫౌండేషన్ ని సహాయం కోరగా బుధవారం మిత్రులు, సభ్యుల సహకారం తో హాలియా కిరాణా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచుకొండ వెంకటేశ్వర్లు 25 కేజిల బియ్యం, ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో నెల రోజులు సరిపడ నిత్యవసార సరుకులు, కూరగాయలను అందజేశారు. ఈ సంధర్భంగా మల్లీఖార్జునరావు మాట్లాడుతూ కంటి చూపు సమస్య తో భాదపడుతున్నా నేను గతకొంతకాలంగా పనిచేసుకోలేని పరిస్థితి లో ఇంటికే పరిమితం అయ్యాను నా ఆర్థిక ఇబ్బంది చూసి చలించి మానవత్వం తో నాకు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమీర్ అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు అమీర్ అలి, ఉపాధ్యాయులు ఇసరాజు సైదులు, ఖాజమైనుద్దిన్, గౌస్ బాబ, హాలియా కిరాణా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచుకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు లక్ష్యాలతో ఉన్నత స్థానానికి ఎదగాలి

**హుజూర్ నగర్ టౌన్, మే 6 ప్రభాతవార్త :**

విద్యార్థులు చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఉన్నత స్థాయికి ఎదగాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధ వారం పట్టణంలోని గోవిందపురం 8వ వార్డు కౌన్సిలర్ కోలా ఉదయ భాను, మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ సంఘం అధ్యక్షులు కోలా నాగేశ్వరరావుల ఆధ్వర్యం లో గోవిందపురం అంబేద్కర్ కళావేదిక లో ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన 18 మంది విద్యార్థులకి ఒక్కొక్కరికి రూ 1 వేయి రూపాయలు చొప్పున నగదు మెమెంటో అందించి శాలు వాలతో సన్మానించారు. అలాగే గోవింద పురం ప్రభుత్వ పాఠశాల నుండి గురుకుల పాఠశాలలో సీట్లు పొంది న 7 గురు విద్యార్థులకు చిరు సత్కారం చేశారు. ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ విద్య తోనే ఎంతోమంది గొప్ప గొప్ప వ్యక్తులు గా మేధావులుగా రాణిం చారని అన్నారు. ప్రతిభకు సాధనే ఆయుధ మని అది ఎవరి సొంతం కాదని గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి ప్రభు త్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంద న్నారు గోవిందాపురం కాలనీ అభి వృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల, నూతన భవనా ల నిర్మాణానికి నిధులు,ఎస్సీ కమిటీ హాల్



నిర్మాణానికి పూర్తి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, పోటు ఉపేందర్, పాలడు గు ధనంజయ, గొర్రె వీరబాబు, గొట్టే శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, ఉదారి పృథ్వి, బండి భాస్కర్, దాసరి పున్నయ్య, కోటమ్మ, గొట్టే ముక్కల రాములు, బాపనపల్లి వేణు, బండి జ్యోతి, జెట్టి ప్రసాదు, బొప్పని నాగ రాజు, రెంటాల కిషోర్, పాస్టర్ దేవి డ్ రాజు, కె, అలేఖ్య, ఆసోదు శ్రీనివాసు సామరాజు, సిద్దు పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి

**మేళ్ళచెరువు మే 6 ప్రభాతవార్త:**

మండలములోని రైతు వేదికలలో గ్రామాలలో బుధవారం జరిగిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక రైతు వారోత్స వాల కార్యక్రమాలలో మండల వ్యవసాయాధికారి జాకోత్ పద్మ మాట్లాడుతూ రైతులంతా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలని కోరారు. మేలురకం విత్తనాలను ఎంపిక చేసుకోవాలని పచ్చిరొట్ట ఎరువులు, జీలుగు విత్తనాలు, ప్రకృతి వ్యవసాయం, నూతన వ్యవసాయ విధానాల గురించి వివరించారు. బ్యాంకులు, సహకార సంఘాలు అందించే దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట ఋణాలు, సహకార సంఘాల ద్వారా రైతులకు అందించే వివిధ సేవలు, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలలో మండల ఉప వ్యవసాయాధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా దొంగరి వెంకటేశ్వర్లు

**హుజూర్ నగర్ టౌన్, మే 6, ప్రభాతవార్త :**



హుజూర్నగర్ మండలం కరక్కాయల గూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ డిసిసిబి మాజీ డైరె క్టర్ దొంగరి వెంకటేశ్వర్లు ను రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ కార్పొరేషన్ పదవి నియా మకం కొరకు కృషి చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయ న నియామకం పట్ల పలువు రు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు

# స్నేహశీలి కృషి వలుడు ఎరగాని గురవయ్య

**హుజూర్ నగర్ టౌన్, మే 6, ప్రభాత వార్త :**



కీర్తిశేషులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్, గౌడ సంఘ నాయకుడు దివంగత యరగాని గురవయ్య గౌడ్ స్నేహశీలి, కృషివలుడని మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఎస్ కే మన్సూర్ అలీ అన్నారు. గత ఏడాది మే 17న అకాల మరణం చెందిన మాజీ కౌన్సిలర్ గౌడ సంఘం నాయకులు ఎరగాని గురవయ్య గౌడ్ మొదటి వర్ధంతి కార్యక్రమం కౌండిన్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సందర్భంగా ఆయన పాల్గొని ఆయన స్థానిక గౌడ సంఘం ఇతర నాయకులతో కలిసి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లా డుతూ స్నేహానికి విలువిచ్చి ఎప్పుడు అండగా ఉండే గురవయ్య మరణం తీరని లోటని ఆయనకు స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుకుంటున్నామ న్నారు. ఎరగని గురువయ్య గౌడ్ పేరుతో సామాజిక సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని కుటుంబ సభ్యులను కోరారు ఈ కార్యక్రమం లో మాజీ పిఏసిఎస్ అధ్యక్షుడు ఎరగాని శ్రీనివాస్ గౌడ్, సత్యనారా యణ గౌడ్, కౌన్సిలర్ జక్కుల మల్లయ్య, డిసిసి మాజీ కార్యదర్శి ఐల వెంకన్న గౌడ్, కుమారులు మున్సిపల్ కమిషనర్ ఎరగాని నవీన్, ఎరగని హరీష్, గుండు వెంకటేశ్వర్లు వట్టికూటి మహేష్, కొరివి వీరయ్య, బెల్లం కొండ వెంకటేశ్వర్లు ధూళిపాల శ్రీనివాస్, జక్కుల జయరాం పలు పార్టీల నాయకులు గౌడ సంఘ ముఖ్యులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘం అధ్యక్షుడిగా జక్కుల నరేందర్ యాదవ్

**హుజూర్ నగర్ టౌన్, మే 6 ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం ( పిఎసిఎస్ ) అధ్యక్షుడిగా జక్కుల నరేందర్ యాదవ్ తిరిగి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత కాలంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు, రైతులకు అందించిన సేవలను గుర్తించి సభ్యులు ఆయన పై మళ్లీ ఆయనకే మద్దతు పలికారు అధ్యక్షుడు జక్కుల నరేందర్ యా దవ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో పాలక వర్గ సభ్యుల మద్దతుతో మరో సారి చైర్మన్ గా రైతులకు సేవ చేసేందుకు అవకాశం దొరికిందన్నారు. రైతుల కు సకాలం లో రుణాలు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంశాలకు ప్రాధాన్య త ఇస్తామని ఈ సందర్భంగా ఆయ న తెలిపారు ఈ సందర్భంగా వైస్ చైర్మన్‌గా కంచర్ల మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు గా ఇందిరాల లక్ష్మీ, దేవరం మల్లీశ్వరి, గోసుల శ్రీను, జక్కుల మల్లమ్మ, దుగ్గి బ్రహ్మం, కటారి శ్రీని వాస్, కందుల పద్మ, మీసాల శ్యాం సుంద ర్, భూక్య లచ్చిరాం నాయ క్, రాయ ల వెంకటేశ్వర్లు బాధ్యత లను స్వీకరించారు.

# ఉపాధి హామీ పనులు తనిఖీ

**పాలకీడు మే,6, ప్రభాతవార్త**

పాలకీడు మండలం నాగిరెడ్డిగూడెం ఆవాస గ్రామం బెట్టేగూడెంలో ఉపాధి హామీ పథకంలో కొనసాగుతున్న ఫీడర్ ఛానల్ పుడికల తీసే పనులను మండల పరిషత్ అభివృద్ది అధికారి జి . లక్ష్మీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో ఎంపీడీఓ ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు, పనుల స్థితిగతులపై వివరాలు తెలుసుకున్నారు. వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు ఉదయం 6 గంటలకే పనిస్థలానికి చేరుకోవాలని సూచించారు.పని ప్రదేశంలో జరుగుతున్న తవ్వకాలు, మట్టిపనులు, కాలువ విస్తరణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, సాంకేతిక ప్రమాణాలు, పనుల పురోగతిపై ప్రశ్నించారు. పనులు సమయానికి పూర్తి చేయడంలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న ఉపాధి హామీ పథకం ద్వారా స్థిరమైన ఆదాయం లభించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు అందువల్ల ప్రతి కూలీకి న్యాయమైన వేతనం, తగిన పని దినాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫీడర్ ఛానల్




పనులు పూర్తయ్యాక గ్రామంలో చేపట్టబోయే పనులపై ప్రణాళికలు పొందించుకొని కూలీలకు అనువుగా పనులు కేటాయించాలని, పనుల నమోదులు, హాజరు వివరాలు పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేస్తే గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పిట్ట కోటయ్య ,కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నల్ల సోమయ్య వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

**శాలిగౌరారం , ప్రభాతవార్త. మే 06,**

శాలిగౌరారం మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) జనశక్తి సీనియర్ నాయకుడు కామ్రేడ్ నల్ల సోమయ్య 30వ వర్ధంతిని సందర్భంగా ఈనెల 17న నిర్వహించనున్న బహిరంగ సభను కరపత్రాలను బుధవారం అమరుల స్మారక కమిటీ నాయకులు పల్స యాదగిరి, రైతు,కూలీ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బొమ్మకంటి కొమరయ్య ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇటుకులపహాడ్ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు నిలయమని, రజాకార్ల వ్యతిరేక పోరాటంలో గ్రామం కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఆస్ఫూర్తితో కామ్రేడ్ నల్ల సోమయ్య సిపిఐ(ఎంఎల్) రెసిస్టెన్సీ, జనశక్తి పార్టీలలో కొనసాగుతూ రైతుల, కూలీల పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని, కూలీ రేట్ల పెంపు, జీతగాండ్ల



సమ్మె, సారా వ్యతిరేక ఉద్యమాల్లో ముందుండి పనిచేశారని కొనియాడారు. దోపిడి పాలనకు వ్యతిరేకంగా అహర్నిశలు కృషి చేస్తూ పార్టీని బలపరిచారని తెలిపారు. ఆయన కుమారుడు నల్ల జగదీశ్ విప్లవ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించాడన్నారు. పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడని గుర్తు చేశారు. ఈ సభలో విప్లవోద్యమ అమరుల ఆశయ సాధనకై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటు రామలింగయ్య, నల్ల చక్రపాని, అక్కెనపల్లి శ్రీరాములు, పెంటయ్య, సోమయ్య, దావుల సోమయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు భారీ స్థాయిలో సహాయ ఉపకరణాల పంపిణీ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :





మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులకు భారీ స్థాయిలో సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఉపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు దఫా దఫాలుగా సహాయ ఉపకరణాలు అందిస్తున్నదని, ఇంకా పరికరాలు అందని వారు ఆందోళన చెందవద్దని త్వరలో అందరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పంపిణీ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడిందని స్పష్టం చేశారు. దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉద్యోగాల్లో 4 శాతం, ఉన్నత విద్యలో 5 శాతం, ఇందిరమ్మ ఇళ్లలో 5 శాతం, రాజీవ్ యువ వికాసంలో 5 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా రూ.2 లక్షల ప్రోత్సాహకం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని చెప్పారు. అదనంగా, 40 శాతం వైకల్యం ఉన్నవారికి స్కూటీలు, ఇతర ఉపకరణాలు అందించడం, చిన్నారుల కోసం బాల భరోస్తా కార్యక్రమం అమలు చేయడం వంటి పథకాల ద్వారా దివ్యాంగుల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కార్పొరేషన్ ద్వారా 68 మందికి, అలింకో సంస్థ ద్వారా 518 మందికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తీ, ఐఓసీఎల్ ఈడీ డీఎస్ రావు, సీడీపీఓలు వెంకట రమణ, శైలజ, స్వరాజ్యం, నాజీ, ఇతర అధికారులు, సిబ్బంది, సుమారు 600 మంది దివ్యాంగులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

బీబీనగర్ ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో మౌలిక సదుపాయాల ఏర్పాటు, సెంటర్ నిర్వాహణ తీరును పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు



## రైతుల సంక్షేమ లక్ష్యంగా నిరంతర కృషి

చౌటుప్పల్, మే 6 ప్రభాతవార్త



రైతుల సంక్షేమ లక్ష్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నిరంతరం పనిచేస్తుందని చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మార్కెట్ యార్డు లో బుధవారం ప్రగతి మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉబ్బు వెంకటయ్య అద్వర్యంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం రైతుల ఉపయోగార్ధం మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకు తార్పాలిన్స్, ఎలక్ట్రానిక్ కాంటాలూ, ఆటోమేటిక్ వడ్లు పట్టే యంత్రాలు, మ్యాచార్ మీటర్స్, అందుబాటులో వుంచడం జరిగిదన్నారు. మార్కెటింగ్ శాఖ ప్రాముఖ్యత/నివేదిక, రైతు బంధు, రైతు భీమా వ్యవసాయ, ఉద్యాన వన శాఖలచే ఇతర వాణిజ్య పంటల మార్పిడి, అయిల్ పామ్ సాగు గురించి రైతులకు అవగాహ నకల్పించనైనది. ఆదర్శ రైతులకు శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుధాల పావణి రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డిగారు, సింగిల్ విండో వైస్ చైర్మన్ చిన్నగోని అంజయ్య, ఏ డి ఏ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, అర్ ఐ సుధాకర్ రావు, కోపరేటివ్ బ్యాంకు మేనేజర్ భాగ్యశ్రీ, కోపరేటివ్ సొసైటి అధికారి సురేష్, శ్రావ్య, మార్కెట్ కమిటీ సభ్యులు ఢిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు చింత లఉమామహేశ్వరి సాయిలు, రాజకీయ ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ కార్యదర్శి వి.రవీందర్ రెడ్డి, ఏపి ఎం.యాదయ్య రైతులు, హమాలీలు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



పెద్దవూర మే 6 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు బుధవారం తాసిల్దార్ కాశీం నాయక్ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులు సుమారు నెల రోజుల క్రితం పోసిన వడ్ల కుప్పలు అలాగే నిలిచిపోయాయి. ఇప్పటివరకు లారీలు రాకపోవడంతో వడ్ల కుప్పలు వర్షానికి తడుస్తూ, రంగు మారుతూ రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని వినతిలో పేర్కొన్నారు. కావున వెంటనే లారీలు పంపించి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు అదేవిధంగా పులిచెర్ల గ్రామ రేషన్ దుకాణంలో గత మూడు నెలల రేషన్ బియ్యం సుమారు 150 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ నిలిచిపోయింది. రేషన్ డీలర్ లేకపోవడంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతి లో పేర్కొన్నారు. వెంటనే ఈ పథకాన్ని పునరుద్ధరించి, లబ్ధిదారులందరికీ మూడు నెలల బియ్యం ఒకేసారి ఇప్పించాలని, అలాగే గ్రామానికి శాశ్వత రేషన్ డీలర్‌ను రెగ్యులర్‌గా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకటయ్య, మాజీ ఎంపిటిసి బుడగపాక లక్ష్మయ్య, బుడిగపాక సత్యనారాయణ వార్డు సభ్యులు, బొడ్డుపల్లి వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు, రైతులు కంసాని శంకర్, వడ్లపల్లి లాలయ్య తదితరులు పాల్గొన్నారు

## గుడిసెలు లేని నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తా

మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా ప్రభుత్వ పాలనద్వారా మిర్యాలగూడ నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా అభివృద్ధి పర్చేందుకు చొరవ చూపుతానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండల పరిధిలోని తడకమల్ల గ్రామంలో బుధవారం నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గతపదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు నిరుపేదలకు అందలేదన్న ఎమ్మెల్యే, పేదోళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే నన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి దే నన్నారు. పార్టీలు, కులాలకు అతీతంగా తొలి విడతలో అర్హులైన పేదలకు 3500 ఇళ్లను మంజూరు చేసినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే త్వరలో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సైదులు, ఉప సర్పంచ్ కుసుమ సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి,గుండు నరేందర్, శనగాని సైదులు, గ్రామ కార్యదర్శి మురళీమోహన్, జిపి వార్డ్ మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లావ్యాప్తంగా పటిష్ట నిఘా

మోతె, మే 6 ప్రభాతవార్త..



జిల్లాలో అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ (ఐపీఎస్) తెలిపారు. పశువులు, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 7 చెక్‌పోస్టుల్లో 24 గంటలపాటు విస్తృత తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానితుల కదలికలపై పూర్తి స్థాయి నిఘా కొనసాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో మోతె పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిళ్లగూడెం టోల్ ప్లాజా వద్ద ఉన్న అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను బుధవారం ఎస్పీ సందర్శించారు. చెక్‌పోస్ట్ వద్ద జరుగుతున్న తనిఖీలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు సాధారణ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్పీ, చెక్‌పోస్టుల్లో పోలీస్ సిబ్బంది 24 గంటలపాటు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై లు అజయ్ కుమార్ , యాదవేందర్ రెడ్డి , ఏఎస్ఐ శ్రీరాములు , పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## 8న ఎస్సి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక

మిర్యాలగూడ, మే 6 ప్రభాతవార్త

: ఎస్సి కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 8 న లబ్ధిదారుల ఎంపిక చేపడుతున్నట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ భవన్ లో ఉదయం పది గంటలకు ప్రారంభమయ్యే శిబిరానికి దరఖాస్తు దారులు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పాస్ ఫోటో లను తీసుకొని శిబిరం వద్దకు రావాల్సిందిగా కోరారు.

## స్వగ్రామానికి చేరిన మృతదేహం:

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన ఫక్రుద్దీన్ అనే వ్యక్తి జీవనోపాధి నిమిత్తం మస్కట్ వెళ్లగా అక్కడ ఐదు రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు, దీంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, కాగా ఫక్రుద్దీన్ మృతదేహం బుధవారం స్వగ్రామం రామన్నపేటకు చేరుకుంది, ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఫక్రుద్దీన్ ఇంటికి వెళ్లి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,

## నూక పల్లిలో కొలువుతీరిన పాత పాలక మండలి



మల్యాల/ ప్రభాతవార్త

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సింగల్ విండోలలో పాతక పాలకవర్గాలే కొనసాగించాలని ఆదేశాలు రావడంతో మల్యాల మండలం నూకపల్లి సింగిల్ విండో పాలకవర్గం బుధవారం మళ్లీ బాధ్యతలను చేపట్టింది, ఈ మేరకు సహకార అధికారులు బాధ్యతలను అప్పగించారు, చైర్మన్ గా బోయినపల్లి మధుసూదన్ రావు తో పాటు పాలకవర్గ మండలి సభ్యులు తమ బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా మద్దతుల సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఉప సర్పంచ్ రాజు పాలక మండలిని అభినందించారు,

## రైతు సంక్షేమానికి పాటు పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మల్యాల/ ప్రభాతవార్త

రాష్టం లో రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని



మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు, బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,వ్యవసాయ రంగంలో పంటల మార్పిడి, అధిక లాభాలు వచ్చే ఆధునిక పంటల సాగు, ఉత్పత్తులు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో పాటు బ్యాంకు అధికారులు తాము అందిస్తున్న సేవలను వివరించారు, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు, కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, సహకార బ్యాంక్ అధికారి మార్కండేయ, వెటర్నరీ డాక్టర్ రాజకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, అధికారులు పాల్గొన్నారు

## రూ,8 లక్షల ఎల్ఓసి అందజేత

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మోత్కు మహేష్ అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి ఖరీదైన వైద్యానికి గాను స్థానిక నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు, స్పందించిన ఎమ్మెల్యే మహేష్ కు మెరుగైన చికిత్స నిమిత్తం నిమ్స్ హాస్పటల్ లో వైద్యానికి గాను రూ 8 లక్షల ఎల్ఓసి ని ఎమ్మెల్యే సత్యం బుధవారం బాధితునీ కుటుంబ సభ్యులకు అందచేశారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

కొడకండ్ల, మే 6 ప్రభాతవార్త :

విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన కొడకండ్ల మండలంలోని చెరువుముందు తండా గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన మృతుడు తండ్రి బానోతు సోమన్న పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మంలం జయరాంతండాకు చెందిన బానోతు వెంకన్న (24) కొడకండ్ల మంలకేంద్రంలోని చెరువుముందు తండా గ్రామంలో కరెంటు పనిచేసేందుకుగాను తండాకు చెందిన భూక్యప్రవీణ్, బానోతు సునీల్ తో కలిసి జీబీ తండాకు చెందిన గుగులోతు ప్రవీణ్‌కు చెందిన కరెంటు పని నిమిత్తం సీఎం తండాకు వెళ్లాడన్నారు. ఐతే అదేరోజు మధ్యాహ్నసమయంలో సీఎం తండాకుచెందిన ధరావత్ శంకర్ చెరువుముందు తండాకు చెందిన ఓ వ్యక్తి ఇంటిముందు కరెంటు స్తంభం షిఫ్టింగ్ పనిచేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా కరెంటు వైరు తగిలి విద్యుత్‌షాక్‌తో బానోతు వెంకన్న అక్కడికక్కడే దుర్మరణం చెందాడని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తన కుమారుడి మరణానికి సంబంధించి ఘటనపై సరైన చట్టరిత్య చర్యలు తీసుకోని తగు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సైబర్ నేరస్తుల మోసాల బారిన పడొద్దు



నడిగూడెం, మే 6, ప్రభాతవార్త:

అత్యాశకు పోయి సైబర్ నేరస్తుల మోసాల బారిన పడవద్దనిఅని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. అక్రమ కార్యక్రమాలపై 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు. నేరాల నివారణలో పోలీసులతో భాగస్వామ్యం కావాలి అని సీఐ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలలో భాగంగా బుధవారం రాత్రి చాకిరాల గ్రామంలో సామాజిక అంశాల పట్ల నేరాల నిర్మూలన పై ప్రజల భాగస్వామ్య అవసరం గురించి అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని 100కు తెలియజేయాలని సూచించారు. ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. మహిళల ,బాలల వేధింపులకు సంబంధించి 112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. పండుగల నేపథ్యంలో ప్రజలంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అక్రమ రవాణాకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్స్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన బాపు రెడ్డి

కథలాపూర్ ప్రభాతవార్త,



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పిఎసిఎస్ చైర్మన్ ల పదవీ కాలాన్ని కొనసాగించాలని కోర్టు ద్వారా తీర్పు వెలువడిన అనంతరం బుధవారం కథలాపూర్ మండల భూషన్ రావు పెట్ పాక్స్ సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతల ను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్, భూషన్ రావు పెట్ పిఎసిఎస్ చైర్మన్ లోక బాపు రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి,గుండారపు గంగాధర్, ఆకుల నర్సయ్య, క్యాతం అనంత రెడ్డి, తిపిరెడ్డి శ్రీకాంత్, లోక రాజ రెడ్డి, గడ్డం దులూర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి,సూరనేని వినోద్ రావు, పాక్స్ సీఈఓ సంజీవ్,రాగుట్ల విజయ్ తదితరులు ఉన్నారు.



## ఇలా ఐతే ఎలా..!

## - మొరాయించిన పోలీస్ జీప్.. నెట్టుకుంటూ తీసుకెళ్లిన సిబ్బంది

జనగామ, మే 6 ప్రభాతవార్త :




జనగామ పోలీస్ వాహనం ఒక్కసారిగా మొరాయించడంతో సిబ్బందే దానిని నెట్టుకుంటూ తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సమయాల్లో వెంటనే స్పందించాల్సిన పోలీస్‌శాఖ వాహనాలే ఇలా స్టార్ట్‌కాక ఆగిపోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది. దీంతో కొందరు సిబ్బంది కలిసి వాహనాన్ని తోసుకుంటూ ముందుకు తీసుకెళ్లిన దృశ్యం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పాత వాహనాలు, సరైన నిర్వహణలోపం కారణంగానే తరచూ ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని సమాచారం. ఇలా ఐతే ఎలా... ప్రజలకు భరోసా కల్పించాల్సిన పోలీస్‌శాఖకు ఆధునిక వాహనాలు, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

--------------------------------

13.

తడిసిన ధాన్యం మిల్లులకు తరలింపు

– సివిల్‌సప్లయ్ డీఎం హతీరామ్

జనగామ టౌన్, మే 6 ప్రభాతవార్త :

అకాల వర్షంవల్ల బుధవారం తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు మిల్లులకి తరలించినట్లు సివిల్ సప్లై డిఎం హతిరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ మండలం చీటకోడూరు, గానుగపహాడ్, బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట, నారాయణపూర్, లింగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన దాదాపు 1605 క్వింటాళ్ళ ధాన్యంను బాయిలర్ మిల్లులకు తరలించినట్లు డిఎం పేర్కొన్నారు.రైతులు ఎవరు ఆందోళనకి గురి కావద్దని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కానీ కొందరు అవాస్తవలను ప్రచారం చేస్తూ రైతులకు భయాందోళనలను కలిగిస్తున్నరన్నారు.ఎక్కడలేని విధంగా జిల్లా కలెక్టర్ మూడేంచల టోకెన్ పద్ధతిని అమలు చేస్తూ ప్రతీకేంద్రానికి ప్రత్యేకంగా ట్రక్‌ని కేటాయించి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగెల వ్యవసాయ, సివిల్ సప్లై, మార్కెటింగ్, రవాణశాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కమ్యూనిస్టులు



దేవరుప్పుల, మే 6 ప్రభాతవార్త :

సివిల్‌సప్లై అధికారులు కాంట్రాక్టర్‌తో లాలూచీ పడుతూ ధాన్యం ఎగుమతుల విషయంలో జాప్యం వహిస్తున్నారని కమ్యూనిస్టులు మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలోని దేవరుప్పుల, కామారెడ్డి గూడెంతోపాటు పలుగ్రామాల్లో పిఎసిఎస్ ఐకెపి ధాన్యంకొనుగోలు కేంద్రాలను సిపిఐ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న మాట్లాడుతూ దేవరుప్పుల మండలవ్యాప్తంగా ధాన్యంకొనుగోలు కేంద్రాలకు లారీల కొరతపై జిల్లావ్యాప్తంగా రైతుల ఎక్కడికక్కడ రహదారులు దిగ్బంధనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లారీ కాంట్రాక్టర్‌తో లాలూచీ పడుతున్న సివిల్ సప్లై అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి సొప్పరి సోమయ్య, జిల్లా నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, నాయకులు బెజగం చంద్రయ్య, రైతులు బాష్పాక రాములు, వంగూరు వెంకన్న, ఎండి అబ్బాస్, ఐలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.